# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 9-1-2026 పేజీలు : 13


వరంగల్, జనవరి 8 :

గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసి గతనెల 22వ తేదీన నూతన పాలకవర్గాలు కొలువుదీరగా, కొందరు స్థానిక నాయకులు పంచాయతీల్లో ఉండే కోఆప్షన్ పదవులపై కన్నేశారు. ప్రతి గ్రామ పంచాయతీలో ముగ్గురు చొప్పున కోఆప్షన్ సభ్యులుగా నియమించుకునే అవకాశం పంచాయతీరాజ్ చట్టం కల్పించింది. దీంతో ప్రభుత్వం కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు త్వరలోనే షెడ్యూల్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. షెడ్యూల్ వచ్చేలోపే కొత్త పాలకవర్గం మద్దతు కూడగట్టుకొని కోఆప్షన్ పదవులు దక్కించుకోవడానికి ఆశావాహులు అప్పుడే ప్రయత్నాలు మొదలుపెట్టారు. కోఆప్షన్ సభ్యుల నియామకానికి సంబంధించిన షెడ్యూల్ నోటిఫికేషన్ ఇంకా జారీ కావలసి ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కొందరు, గెలుపునకు సహకరించామని మరికొందరు కోఆప్షన్ పదవులను ఆశిస్తున్నారు. గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాల చుట్టూ తిరగడంతోపాటు ఆయాపార్టీల ముఖ్యనేతల చుట్టూ కోఆప్షన్ పదవుల కోసం ప్రదక్షణలు చేస్తున్నారు. దీంతో జిల్లాలోని గ్రామపంచాయతీలో కోఆప్షన్ల సందడి కనిపిస్తోంది.

# కో ఆప్షన్ పదవులపై కన్ను

## పంచాయతీకి ముగ్గురు చొప్పున కో ఆప్షన్ సభ్యులు..

ప్రజల భాగస్వామ్యం పెంపొందించేందుకు స్థానిక సంస్థల్లో కో ఆప్షన్ సభ్యులుగా వివిధ వర్గాల నుంచి ముగ్గురిని ఎన్నుకుంటారు. జిల్లాలో 263గ్రామపంచాయతీలు ఉండగా కోఆప్షన్ సభ్యులుగా 789మందికి అవకాశం ఉంటుంది. కోఆప్షన్ సభ్యులలో గతంలో గ్రామ పంచాయతీలో పాలకవర్గాల్లో పనిచేసిన వారు ఒకరు, ఉద్యోగ విరమణ చేసిన వారు ఒకరు, గ్రామ సమైక్య అధ్యక్షరాలు ఒకరు ఉంటారు. కోఆప్షన్ సభ్యుడికి వార్డు సభ్యులతో సమాన హెూదా, ప్రోటోకాల్ ఉంటుంది. చర్చల్లో పాల్గొనడం, సూచనలు ఇవ్వడం చేయవచ్చు. తీర్మానంపై ఓటువేసే హక్కు వీరికి ఉండదు. గ్రామపంచాయతీలో కోఆప్షన్ సభ్యుల స్థానాల భర్తీకి ప్రభుత్వం ఇంకా ఉత్తర్వులు వెల్లడించక పోయినా గ్రామాల్లో మాత్రం పదవులు దక్కించుకోవడానికి ఆశావాహులు చేస్తున్న హడావుడి కోలాహలంగా మారింది.




పావులు కదుపుతున్న ఆశావహులు

పార్టీలో కొత్త జోష్

గ్రామాల్లో సందడి

# లైసెన్స్డ్ సర్వేయర్లు అవగాహన కలిగి ఉండాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

వివరాలు 13లో...





# వరంగల్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

- వెయ్యి ఏళ్లకు పూర్వమే ఓరుగల్లు నగరం కాకతీయుల రాజధాని
- అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరం
- ప్రభుత్వాలు మారిన అభివృద్ధికి నోచుకొని వరంగల్
- డబల్ ఇంజన్ సర్కార్ తోనే వరంగల్‌కు మహర్దశ
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు

2 లో..

వరంగల్ సిటీ, జనవరి 08(ప్రజాజ్యోతి):
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు తొలిసారిగా పార్టీ అధ్యక్షుడి హెూదాలో వరంగల్ పర్యటన చేశారు.

# వరంగల్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**- వెయ్యి ఏళ్లకు పూర్వమే ఓరుగల్లు నగరం కాకతీయుల రాజధాని**

**- అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరం - ప్రభుత్వాలు మారిన అభివృద్ధికి నోచుకొని వరంగల్**

**- డబల్ ఇంజన్ సర్కార్ తోనే వరంగల్‌కు మహర్దశ - బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు**



**వరంగల్ సిటీ, జనవరి 08(ప్రజాజ్యోతి):**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు తొలిసారిగా పార్టీ అధ్యక్షుడి హోదాలో వరంగల్ పర్యటన చేశారు. గురువారం నగరంలోని ఓ వేడుకల మందిరంలో వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు హాజరయ్యారు. వరంగల్ చౌరస్తాలో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలు కాషాయ జెండాలు పట్టుకుని భారీ బైక్ ర్యాలీ చేయగా అండర్ బ్రిడ్జి వద్ద శివనగర్ మండలం నాయకులు క్రేన్ సహాయంతో భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం రాజశ్రీ గార్డెన్లో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో కార్యకర్తల ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాం చందర్ రావు ప్రసంగించారు. ముందుగా నాయకులు శాలువతో సత్కరించి త్రిశూలాన్ని బహుకరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ వరంగల్ మహానగరం అత్యంత ప్రాచీన నగరం. దేశంలోనే కాశీ తర్వాత అంతటి ప్రత్యేకతలు, విశిష్టతలు, “పంచ శైవక్షత్రాలు” కలిగిన వరంగల్ వెయ్యి ఏళ్లకు పూర్వమే కాకతీయుల రాజధానిగా ఉంది. ఇక్కడి గుడులు, గొలుసు కట్టు చెరువులు, నగరం భారతదేశనికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఇంతటి చరిత్ర ఉన్న వరంగల్ ను గత కేసీఆర్ ప్రభుత్వం, ప్రస్తుతం ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ నగరం ప్రతి రోజు స్థానికులతో పాటు విద్య, ఉద్యోగం, వ్యాపారం పేరుతో వచ్చే వారితో కలిపి సుమారుగా 30 లక్షల మంది జనాభా ఉంటారు. ఇంతటి చరిత్రతో పాటు, పత్తి, వరి పండించే రైతులు ఉమ్మడి రాష్ట్రంలోనూ వరంగల్ నెంబర్ వన్ గా ఉంది. అందుకే ఇక్కడ గతంలోనే అజంజాహి వస్త్ర పరిశ్రమ, ఎయిర్ పోర్ట్ నిర్మాణాలు జరిగాయి. కానీ ప్రత్యేక రాష్ట్రం కొట్లాడి సాధించుకున్నాక మాత్రం కాకతీయుల రాజధాని నాటి ఓరుగల్లు, నేటి వరంగల్ మాత్రం ఆ స్థాయి అభివృద్ధికీ మాత్రం నోచుకోవడం లేదు. దానికి ప్రధాన కారణం ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలకులు, ఇక్కడి స్థానిక నాయకులు. కనీస అవగాహన సోయి లేని వాళ్ళు ఇక్కడి నుండి ప్రదినిధ్యం వహించాడం సిగ్గు చేటు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ వరంగల్ మహానగరాన్ని సర్వతో ముఖాభివృద్ధి కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నేరుగా నిధులు పంపిస్తున్నారు. స్మార్ట్ సిటీ, అమృత్ స్కిం, హృదయ్ పథకం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నగరంగా తీర్చిదిద్దడానికి రోడ్లు, డ్రైనేజీలు, చారిత్రాత్మక కట్టడాలు, వ్యాపార సముదాయాలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడానికి ఈ ప్రధాన మూడు పథకాలను కేటాయించి అభివృద్ధికి నేరుగా నిధులు ఇచ్చిన కూడా ఇక్కడి స్థానిక ప్రజాప్రతినిధులు, గత ప్రస్తుత ప్రభుత్వాలు అవినీతికి తావిస్తూ అభివృద్ధిని మరిచి ఇచ్చిన నిధులను దారి మల్లించి అరకొరక నిధులతో చేసిన అభివృద్ధిని మేము అంటే మేము చేశామని గొప్పలు కొట్టుకోవడం తప్ప ఇక్కడ ఒక్క రూపాయి కూడా రాష్ట్రం నుంచి కేటాయించి చేసిన ఒక్క అభివృద్ధి కూడా లేకపోవడం బాధాకరం. పైగా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేసిన అభివృద్ధి పనులను ప్రారంభిస్తూ మేము ప్రారంభించాం, మేము కేటాయించాం, మేము చేశామని చెప్పుకోవడం, బిఆర్ఎస్, కాంగ్రెస్ వారి నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. వరంగల్లో నిర్మించే టెక్స్టైల్ పార్కుకు, మామునూరులో నిర్మించే ఏర్పోర్ట్ కూడా పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యతయుతంగా నిధులు కేటాయించి అన్ని అనుమతులను ఇచ్చింది మోదీ సర్కార్. ఈ నగరంలో రైల్వే పరిశ్రమలను నిర్మించిన చరిత్ర మోడీ ప్రభుత్వం. వరంగల్ నగరానికి పూర్వ వైభవం రావాలి అంటే వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరాలి.వికాకతీయుల కళావైభవం మరోసారి అందించాలి అంటే కాషాయ జెండాతోనే సాధ్యం. గత ప్రభుత్వం ప్రతి ఏడాది 300 కోట్లు ఇస్తానని నమ్మబలికి కార్పొరేషన్ లో జెండా ఎగరేసింది. కానీ ఒక్కరూపాయి ఇవ్వలేదు. పైగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పథకాలను పక్కదారి పట్టించి నిధులను దుర్వినియోగం చేసారు. ఇక కాంగ్రెస్ ఇచ్చిన హామీలు చుస్తే మతి పోవాల్సిందే... అండర్ గ్రౌండ్ డ్రైనేజి, మాస్టర్ ప్లాన్ అమలు, ప్రత్యేక నిధులు, ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కలేనన్నన్ని హామీలుయిచ్చారు. ఒక్కటి కూడా అమలు చేయలేదు. పెండింగ్ పనులు చేసి ప్రారంభించి, మీము చేసాం అని గొప్పలు చెప్పుకుంటున్నారు. నిధులు మాత్రం కేంద్రం ప్రభుత్వం ఇచ్చింది అని చెప్పడానికి మాత్రం మనసు రావడం లేదు. వరంగల్ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేసేది కేవలం నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి పార్టీ మాత్రమే. ఈ విషయాన్ని పార్టీ బూతు అధ్యక్షులు ప్రతి గడపకు తీసుకెళ్లాలి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి వరంగల్లో తీవ్రవాదుల మూలాలు పెరిగాయి. గత ఏడాది కేంద్ర దర్యాప్తు సంస్థల వాళ్ళు మూడు సార్లు నగరంలో సోదాలు నిర్వహించారు. హిందూ దేవాలయాలు ధ్వంసం అవుతున్నాయి. మొన్న పైడిపెల్లిలో మైసమ్మగుడిని కూల్చారు. ఖిలా వరంగల్ కోటలోని ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. . కాకతీయుల కళ సంపద కాపాడాలి అన్న, వరంగల్ అభివృద్ధి చెందాలి అన్న, ఇక్కడి అవినీతిని అంతమొందిచాలి అంటే బీజేపీకీ ఓటు వేయాలని ప్రజలకు చెప్పాలి. హైదరాబాద్ కంటే ముందే వరంగల్ కు రాజధానిగా వెలుగొందిన చరిత్ర ఉంది. ఇప్పుడు కూడా హైదరాబాద్ తరువాత ఆర్థిక, వ్యాపార రంగాలలో పోటీ పడుతున్నది. ఇక్కడి వ్యాపారులకు, ప్రజలకు బీజేపీ భరోసా కల్పించాలి. బిఆరెస్, కాంగ్రెస్ పాలన వరంగల్ కు శాపంగా మారింది. ఇంకా ఇక్కడ రౌడీ ఇజం, గుండా ఇజం రాజ్యం ఎలుతుంది. బీజేపీకీ ఒక్క అవకాశం ఇస్తే వీటన్నిటికీ ముగింపు పలుకుతాం. డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుంది. డిల్లీ, గల్లీ రెండింటిలో బీజేపీ ఉంటే అభివృద్ధి పరుగులు పేడుతుంది. బీజేపీ వస్తే ఇక్కడి యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశలు మెరుగు పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎం గౌతమ్ రావు, తూళ్ల వీరేందర్ గౌడ్, వేముల అశోక్, వరంగల్ జిల్లా ఇన్చార్జి కొండపల్లి శ్రీధర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు మార్తనేని ధర్మారావు, వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్, ఆరూరి రమేష్, మాజీ ఎమ్మెల్సీ టి రాజేశ్వరరావు, జయపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రత్నం సతీష్, మాజీ జిల్లా అధ్యక్షులు ఎట్లా అశోక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్ మల్లాడి తిరుపతిరెడ్డి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మరియు ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్



**చెన్నారావుపేట జనవరి 8 (ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో ఇటీవల మరణించిన మేడి సుగుణమ్మ కుటుంబ సభ్యులు,కుమారుడు మేడి శ్రీధర్ కు మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యం పంపిణీ చేసిన సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ మరియు గ్రామ పార్టి అధ్యక్షుడు మొర్రి కట్టయ్య,మాజీ ఎంపీటీసీ మొగిలి కేశవ రెడ్డి,.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ మరపల వీరాస్వామి,గుర్రం రవి, మరాఠి కట్టయ్య,బండి రమేష్,కత్తి స్వామి,మేడి సుధాకర్, దేవ్ సింగ్,బర్ల యాకయ్యా,పల్లె సతీష్ బాబు, మేర్గు నారాయణ,, కుండే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## యువతలో క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం పెంచాలనే సంకల్పంతో సీఎం కప్

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 08:.**
క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంచాలనే సంకల్పంతో సీఎం కప్ 2025 – 26 ఏర్పాటు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు.గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే జీఎస్సార్ సీఎం కప్ క్రీడాజ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించి, విద్యార్థులతో కలిసి కొద్దిదూరం ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల్లో ప్రతి క్రీడాకారుడిని రాష్ట్రస్థాయి వేదిక వరకు తీసుకెళ్లడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎంకు ద్వారా క్రీడలను జీవితంగా మార్చుకునే అవకాశాన్ని యువతకు అందిస్తామన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రతిభ ఉన్న క్రీడాకారుల భవిష్యత్తు వృధా కాకూడదని, యువత క్రీడల్లో ముందుకు రావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి జిల్లా క్రీడల శాఖ అధికారి రఘు హ్యాండ్ బాల్ జనరల్ సెక్రెటరీ కుమార్ యాదవ్ పాఠశాల హెచ్ఎం సతీష్ స్థానిక సర్పంచి కటుకూరి రాధిక శ్రీనివాస్ ఉప సర్పంచ్ కృష్ణ నాయకులు విడిదినేని అశోక్,ఓద్దుల అశోక్ రెడ్డి, మండల అధ్యక్షులు రేపక రాజేందర్, ఎండి చోటే మియా,తాళ్లపల్లి భాస్కరరావు, సోషల్ మీడియా ఇన్చార్జి జోడు ప్రదీప్ ముదిరాజ్,మామిళ్ల మల్లికార్జున్,దూడపాక దుర్గయ్య, నేరెళ్ల రాజు,లక్ష్మిరెడ్డి పల్లి సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల వెంకటేష్, పోశాల మహేష్,బొడిగె శివ,రక్షత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్టర్లకు నిత్యావసర వస్తువులు నూతన వస్త్రాలు పంపిణీ

**సి సి ఓ సి కమిటి అధ్యక్షుడు పైడిపెల్లి ఎల్లేశా**

**ఏటూర్ నాగారం జనవరి 08 ప్రజా జ్యోతి :** ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపురంలో గురువారం ఫాస్టర్లకు నిత్యావసర వస్తువులు నూతన వస్త్రాలు 25కేజీల బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ సిసిఓసి కమిటీ అధ్యక్షులు రెవరెండ్ పైడిపెల్లి ఎల్లేశా మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఆయా మండలాలలో ఉన్న 30 మంది పాస్టర్లకు నిత్యవసర సరుకులు.25 కేజీల బియ్యం. నూతన దుస్తులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా జిల్లా కమిటీ అధ్యక్షులు వారి అందరి కోసం ప్రార్థన చేసి వారినీ ఆశీర్వదించారు.ప్రతి ఒక్కరూ కుటుంబం తో కలిసి ఆయురారోగ్యాలతో బాగుండాలని దీవించారు. దేవుడి సేవలో



ఆయన మార్గశీలో ప్రయాణం చేస్తూ ఫాస్టర్లు సేవలను అందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పాటిస్తేనే కుటుంబ భవిష్యత్ సురక్షితం

**ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్**

**నర్సంపేట జనవరి 8 (ప్రజా జ్యోతి):** నర్సంపేటలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో డఫోడిల్స్ పాఠశాల సంపూర్ణ మద్దతువిద్యతో పాటు విలువలు, బాధ్యతలను నేర్పడమే డఫోడిల్స్ లక్ష్యం – డఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ రోడ్డు భద్రత పాటిస్తేనే కుటుంబ భవిష్యత్ సురక్షతంగా ఉంటుందని ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం నర్సంపేట పట్టణ కేంద్రంలో నర్సంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం లోఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.హెల్మెట్ లేకపోతే రైడ్ కాదూ సీటు బెల్ట్ లేకపోతే డ్రైవ్ కాదు అనే నినాదాలతో నిర్వహించిన బైక్ ర్యాలీలో డఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బైక్ ర్యాలీని ప్రారంభించిన డీసీపీ అంకిత్ కుమార్, హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకు, సీట్ బెల్ట్ వినియోగించిన నాలుగు చక్రాల వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేస్తూ అభినందిస్తూ డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూరోడ్డు భద్రత ప్రతి ఒక్కరి వ్యక్తిగత బాధ్యత. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనాల్లో సీట్ బెల్ట్ వినియోగం



తప్పనిసరి. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారి తీస్తుంది. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు అని అన్నారు. అనంతరం డఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూరోడ్డు భద్రత ఒక రోజు కార్యక్రమం కాదూ ఇది జీవితాంతం పాటించాల్సిన బాధ్యత.అందుకే మా డఫోడిల్స్ పాఠశాలలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలు అలవాటు చేస్తే సమాజంలో తప్పకుండా మార్పు వస్తుంది. విద్యతో పాటు విలువలు, బాధ్యతలను నేర్పడమే డఫోడిల్స్ లక్ష్యం అని భవిష్యత్తులో కూడా రోడ్డు భద్రత వంటి సామాజిక కార్యక్రమాల్లో డఫోడిల్స్ పాఠశాల ముందుండి పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో సీఐ రఘుపతి రెడ్డి, అరుణ్ కుమార్, పోలీస్ శాఖ, డఫోడిల్స్ పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి,ప్రధానోపాద్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ రీటా, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడాప్రతిభకు సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశం

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)** యువత తమ క్రీడా ప్రతిభను కనబరచడానికి సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశమని ఈ పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు.గురువారం ములుగు జిల్లా కలెక్టరేట్ లో సీఎం కప్ రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..గ్రామీణస్థాయి క్రీడాకారులలో ప్రతిభను వెలికితీయడం కోసం సీఎం కప్ రెండవ ఎడిషన్ సరైన వేదిక అని,ఈ అవకాశాన్ని గ్రామీణస్థాయి యువత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ క్రీడాపోటీలకు సంబంధించిన అవగాహన కల్పించడానికి జిల్లాలో ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు మూడు రోజుల వరకు,8న ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉదయం 9గంటల నుండి 10 గంటల వరకు,జడ్పీహెచ్ఎస్ మల్లంపల్లి పాఠశాలలో 11 గంటల నుండి 12గంటల వరకు,జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ పాఠశాలలో మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటలవరకు,జడ్పీహెచ్ ఎస్ గోవిందరావుపేట పాఠశాలలో సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు,9న ఏటూరునాగారం ఐటిడిఏ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు,జడ్పీహెచ్ఎస్ మంగపేట పాఠశాలలో 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు,ఏహెచ్ఎస్



గర్ల్స్ తాడ్వాయి పాఠశాలలో మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటల వరకు,10వ తేదీన జడ్పీహెచ్ఎస్ ముప్పనపల్లి పాఠశాలలో ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు,జడ్పీహెచ్ఎస్ వాజేడు పాఠశాలలో 11 గంటల నుండి మధ్యాహ్నం12 గంటలవరకు,జడ్పీహెచ్ఎస్ వెంకటాపురం పాఠశాలలో మధ్యాహ్నం 2 గంటల నుండి 3గంటలవరకు టార్చ్ ర్యాలీ కొనసాగనుంది పేర్కొన్నారు.శాట్స్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు వివిధ స్థాయిల్లో మొత్తం 44 రకాల క్రీడలల్లో పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ నెల 17 నుండి 22 వరకు గ్రామస్థాయిలో, 28 నుండి 31 వరకు వరకు మండల స్థాయి, ఫిబ్రవరి 3 నుండి 7 వరకు నియోజకవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 10 నుండి 14 వరకు జిల్లా స్థాయిలో,ఫిబ్రవరి 19 నుండి 26 వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరగనున్నాయని తెలిపారు. ములుగు జిల్లా క్రీడాకారులు ఎక్కువ మెడల్స్ సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి మలోత్ సర్దార్ సింగ్,డిఈఓ సిద్ధార్థ రెడ్డి,జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పగడాల వెంకటేశ్వర్ రెడ్డి,ఇతర అధికారులు,పీడీలు,పిఈటి లు,కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ**

**వెంకటాపూర్ జనవరి 08 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వెంకటాపూర్ సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ అన్నారు.గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది పేద విద్యార్థులు ఉంటారని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. విద్యార్థులకు రోజు వారి పాఠశాల మెనూ ఆధారంగా ఆహారం నాణ్యత సరిగా అందుతున్నాయా లేదా అని విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్న భోజన సిబ్బందిని వంటలకు కూరలు మంచిగా వండాలని హెచ్చరించారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు,ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి,మాజీ ఎస్ ఎంసి చైర్మన్ చీకుర్తి రమేష్, వార్డుమెంబర్లు బానోత్ సునీల్ గవాస్కర్,నల్ల కోటి, కాంగ్రెస్ మండల నాయకులు జాకీర్,అన్నెవేన శ్రావణ్, మిల్కూరి యుగేందర్,బుస్స గణేశ్,బానోత్ రాజేందర్ తదితరలు పాల్గొన్నారు.

# యాసంగి చలికి వరి నారుమడి యాజమాన్యం లో ప్రత్యేక మెలకువలు

**వరంగల్ కలెక్టరేట్ జనవరి 08 (ప్రజా జ్యోతి) :** వరంగల్ జిల్లా రైతాంగంకు తెలియజేయునది



యాసంగిలో చలి వాతావరణము ఎక్కువగా ఉన్నందున వరి నారుమడి కి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. చలి సమస్యను అధిగమించడానికి నారుమడి చుట్టూ ఇనుప చువ్వలు లేదా వెదురు కర్రలతో ఊతం ఇచ్చి నారుమడి పైన పలుచని పాలిథిన్ షీట్ లేదా ఖాళీ పాలిథిన్ యూరియా బస్తాల సంచులతో తయారు చేసిన పట్టాలతో సాయంత్రం వేళలో కప్పి ఉంచి మరుసటి రోజు ఉదయాన్నే తీసివేయాలి. రాత్రి వేళలో నీరు నిండుగా ఉంచి, తెల్లవారుజామున నీరు తీసివేసి కొత్తనీరు పెట్టాలి. జింక్ లోపల లక్షణాలు కనిపించిన ఎడల జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటిలో చొప్పున కలుపు కొని నారు పైన పిచికారి చేయాలి. రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గినప్పుడు, చలి తీవ్రత పెరిగి సరిగా నారు ఎదగక ఎర్రబడి, కొన్నిసార్లు నారు కూడా చనిపోతుంది. కావున నారు ఆరోగ్యంగా పెరగడానికి పైపాటిగా యూరియా రెండు గుంటల నారుముడికి రెండు కిలోలు చొప్పున దానికి ఐదు గ్రాముల కార్బన్డిజం ఒమ్యాశీకోజెబ్ (సాఫ్) మిశ్రమ మందును కలిపి వేసుకోవాలి. వరి నారుమడి చలి తీవ్రతకు నారు పసుపు రంగుకు లేదా ఎర్రబడినచో లీటర్ నీటికి 10 గ్రాముల 19:19:19 చొప్పున కల్పి పిచికారీ చేయాలి. నారు పీకే ఏడు రోజులు ముందు తప్పని సరిగా గుంట నార్మడికి 400 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఇసుకలో కలిపి నారుమడిలో పలుచగా నీరు ఉంచి చల్లాలి. దీని వలన మొగిపురుగు మరియు ఉల్లి కోడు వరి నాటిన తర్వాత 20 –25 రోజుల వరకు రాకుండా అరికట్టును ఆకులపై నూలుకండె ఆకారంలో మచ్చలు కన్పించిన యెడల అగ్గితెగులుగా భావించి ట్రయిసైక్లోజోలు ఒమ్యాంకొజెబ్ (మెర్జర్) లీటర్ నీటికి 2.5 గ్రాముల చొప్పున పిచికారీ చేసి అరికట్టుకోవాలి.20 నుండి 25 రోజుల లేత నారును నాటు పెట్టుకోవాలి. రైతులందరూ పైన తెలిపిన సలహాలు, సూచనలు పాటించి ఆరోగ్యవంతమైన లేత నారును నాటు పెట్టుకొని అధిక దిగుబడి పొందాలని జిల్లా వ్యవసాయాధికారి కె. అనురాధ తెలిపారు.

# అభివృద్ధిపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు

**- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్**



**నర్సంపేట జనవరి 8 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట పదేండ్లు బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పది సంవత్సరాలు అధికారం ఇస్తే సకాలంలో పనులు పూర్తి చేయకుండా కాలయాపన చేసిన వారికి అభివృద్ధిపై మాట్లాడే అర్హత లేదని నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ, పదేండ్లు మీరు మీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఎందుకు సకాలంలో పనులు పూర్తి చేయలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు, తీరా అధికారం కోల్పోయి రెండేళ్లు పూర్తయి మున్సిపల్ ఎన్నికలు రానున్న సందర్భంలో ప్రజలపై కపట ప్రేమను చూపించడం సరికాదని మీ తీరును ప్రజలే గమనిస్తున్నారని అన్నారు, 2019 లో ఆడిటోరియంకు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించి 2023 వరకు ఐదేండ్లు ఎందుకు పూర్తి చేయలేకపోయారు అని అడుగుతున్నాము, అది మీ అసమర్థత కాదా అదేవిధంగా అంగడిలో ఫిష్, చికెన్, మటన్, పండ్ల మార్కెట్ ను ఒకే చోట నిర్మాణం చేపడతామని పునాదులు వేసి పిల్లర్లను పోసి నిర్మాణాలు చేపట్టకుండా గాలికి వదిలేసింది మీరు కాదని మేము అడుగుతున్నాము, అభివృద్ధి పేర్లతో నాటి నుండి నేటి కోటలు కట్టింది మీరు మీ బీఆర్ఎస్ పార్టీనే అనే విషయాన్ని మరవద్దన్నారు ఇటీవల వచ్చిన పేపర్ ప్రకటనల గురించి మాట్లాడిన మీరు 10కోట్లు పందికొక్కుల పాలునే కథనానికి కారకులు మీరు కదా అని మేము అడుగుతున్నాము సకాలంలో ఆడిటోరియం మరియు నాన్ వెజ్, ఫ్రూట్ మార్కెట్ ఎందుకు నిర్మాణం చేపట్టలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలి, అభివృద్ధి పేరులతో శిలాఫలకాలు చేసి తూతూ మంత్రంగా నిర్మాణాలు చేపట్టి చేతులు దులుపుకున్న మీకు అభివృద్ధిపై మాట్లాడే హక్కు ఏ మాత్రం లేదు, 2కోట్లతో నర్సంపేట అంగడిలో 2021 మోడల్ వెజిటేబుల్ మార్కెట్ నిర్మిస్తాం చెప్పటి మార్కెట్ ప్రారంభించిన మీరు కూరగాయలు అమ్మే వ్యాపారులకు షాపు నెంబర్లను ఎందుకు కేటాయించ లేకపోయారు, కేవలం మీ కాంట్రాక్టర్ల లబ్ధి కోసం వెజిటేబుల్ మార్కెట్ బిల్డింగ్ నిర్మాణాలు చేపడితే అది తాగుబోతులకు గంజాయి తాగేవాళ్లకు అడ్డాగా మారి దాదాపు నాలుగు సంవత్సరాలు నిరుపయోగంగా ఉన్నది గమనించి మా నాయకుడు నర్సంపేట శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి గెలిసిన తర్వాత వెజిటేబుల్ మార్కెట్ ను సందర్శించి కూరగాయల అమ్మే వ్యాపారులతో మాట్లాడి వెజిటేబుల్ మార్కెట్ చుట్టూ గ్రిల్స్ మరియు తలుపులను ఏర్పాటు చేసి కూరగాయలు అమ్మే వారికి షాపు నెంబర్లు ఇచ్చి కూరగాయలు అమ్ముకునే సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని తెలియజేస్తున్నాం, బీఆర్ఎస్ ప్రభుత్వం కుమ్మకుంట నిధులు మంజూరు చేస్తే మా కాంగ్రెస్ పార్టీ దాన్ని అడ్డుకున్నదంటూ కేసులు వేసి కోర్టు స్టే తీసుకురావడం జరిగిందని రెండేండ్ల మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పై అసత్య ప్రచారాలు చేసే నాయకులను అడుగుతున్నాం బీఆర్ఎస్ పాలనలో పార్కు అభివృద్ధి చేస్తుంటే అడ్డుపడ్డది ఎవరు నిరూపించాలని, బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు మాట్లాడుతూ ఏదైనా అంశంపై మాట్లాడే ముందు దాని గురించి తెలుసుకొని మాట్లాడాలని మాట్లాడిన వారికి నేను ఒకటే చెప్పదలుచుకున్న నేను కాదు మా నాయకుల దగ్గరికి వెళ్లి అడిగేది తెలుసుకునేది మీరు మీ నాయకుల దగ్గరికి వెళ్లి అడగండి పదేండ్లు మనపై నమ్మకంతో ప్రజలు మనకు అధికారాన్ని కట్టబెడితే ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాలు ఎందుకు చేపట్టలేకపోయామని ఎందుకు ప్రజలకు ఇచ్చి అనేక హామీలను నెరవేర్చలేకపోయామని అడిగి తెలుసుకుంటే మంచిదని, బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను నిన్న టిఆర్ఎస్ పార్టీవాళ్లు చూపించిన బ్రోచర్ లో ఉన్నవి కొన్నిటిని వారికి గుర్తుచేయదలుచుకున్నాను రూపాయలు 53 కోట్లతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు హామీ ఏమైంది, 18 కోట్లతో పట్టణంలో ఫుట్ పాత్ నిర్మాణం ఏమైంది,(ఎన్ ఏ ఏ సి) స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏమైంది, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏమైంది, మైనార్టీ బాలికల కోసం రెసిడెన్షియల్ స్కూల్ ఏమైందో పట్టణ ప్రజలకు సమాధానం చెప్పాలి అంతే కాకుండా మీరు గతంలో తీసుకొచ్చిన నిధుల పనుల చేజిక్కించుకున్న మీ పార్టీ కాంట్రాక్టర్ సకాలంలో పనులు చేయకపోతే ఆ నిధులు ల్యాప్స్ అయిన విషయం కూడా గుర్తుంచుకోవాలని అన్నారు, నర్సంపేటలో అభివృద్ధి జరగడం లేదంటూ మా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పై అసత్య ప్రచారాలు చేస్తున్న నాయకులారా గుర్తుంచుకోండి నేడు నర్సంపేట పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని పట్టణ ప్రజల గుర్తిస్తున్నారు సరైన సమయంలో సరైన పద్ధతిలో మీకు మీ పార్టీకి చెందిన నాయకులకు సరైన బుద్ధిని చెబుతారని, రానున్న రోజుల్లో జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాలు నర్సంపేట మున్సిపాలిటీపై ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు..కార్యక్రమంలో నర్సంపేట పట్టణ యూత్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ సల్మాన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు కొర్ర రాహుల్,పున్నం రాజు,భూక్య గణేష్,దూసరి కరుణాకర్,దేవ,అరుణ్,సాయి, ప్రశాంత్, శివ,తదితరులు పాల్గొన్నారు..

# మండలంలో టార్చ్ ర్యాలీ

**చిట్యాల( ప్రజా జ్యోతి) జనవరి 8,,**



గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ నెలలో జరగనున్న క్రీడా పోటీలకు సంబంధించి చీఫ్ మినిస్టర్స్ కప్ 2వ ఎడిషన్ -2025 ను టార్చ్ ర్యాలీ నిర్వహణలో చిట్యాల నూతన సర్పంచ్ తౌటం లక్ష్మ డి.ఎస్.ఓ చిర్ర రాఘు, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి గురువారం టార్చ్ ర్యాలీ నిర్వహించారు. క్రీడాపోటీలకు సంబంధించి అవగాహన కల్పించడానికి ఈ నెల 8 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు పది రోజుల వరకు టార్చ్ ర్యాలీ కొనసాగనుంది.కాగా ఈ నెల 17 వ తేదీ నుంచి 22 వరకు గ్రామ స్థాయిలో, 28 నుంచి 31 వ తేదీ వరకు మండల స్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 19 నుంచి 26 వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరగనున్నాయి. గత సంవత్సరం డిసెంబర్ నెలలో జరగాల్సిన క్రీడలు వాయిదా పడిన తరుణంలో గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ స్థాయిల్లో మొత్తం 44 రకాల క్రీడల్లో శాట్స్ పోటీలను నిర్వహించనుంది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ , 4వ వార్డ్ సభ్యులు తౌటం నవీన్ ఏం ఇ వో రఘుపతి , ఎ స్ఐ. శ్రవణ్ , తహసీల్దార్ షేక్ బాబా ఇమామ్ లు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ పాఠశాలలో శోభాయామానంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**వర్ధన్నపేట జనవరి 8, ప్రజా జ్యోతి.**



పిల్లలు చదువుతోపాటు సంస్కృతి,సంప్రదాయాలను అలవర్చుకోవాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని కొండూరు క్రాస్ వద్దగల అల్ఫోర్స్ హై స్కూల్ లో విద్యార్థుల కోలాహలం, ఆనందోత్సవాల నడుమ ఔరా అనే విధంగా ముందస్తు సంక్రాంతి సంబరాలను శోభాయామానంగా నిర్వహించారు.ఈ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై శ్రీ వెంకటేశ్వర స్వామికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి భోగిమంట వెలిగించి సంబరాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,పండుగల విశిష్టతను ప్రతి ఒక్క విద్యార్థి చిన్నతనం నుంచి తెలుసుకోవాలనే ఉద్దేశంతో తమ పాఠశాలలో అన్ని రకాల పండుగలను నిర్వహిస్తున్నామని తెలిపారు.భవిష్యత్ తరాల వారికి మన సాంప్రదాయాలు, కట్టుబాటులు, పండుగలు గుర్తుండేలా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉన్నదని మరియు ఈ పండుగ ద్వారా పల్లెల ప్రాముఖ్యతను తెలుపుతామని చెప్పారు. ముఖ్యంగా రైతులకు చాలా గొప్ప పండుగని అదే విధంగా మహిళలు సైతం ఈ పండుగను చాలా విశిష్టంగా పరిగణిస్తారని చెప్పారు.ఈ పండుగలో ప్రధానమైనటువంటి ముగ్గులు చాలా సృజనాత్మకంగా ఆకర్షణీయంగా వేస్తారని మరియు పిండివంటలు చాలా రుచికరంగా చేయడమే కాకుండా పేదవారికి పంచి పెట్టడం చాలా గొప్ప అనుభూతినిస్తుందని చెప్పారు.మహిళలు గౌరీదేవి వ్రతాన్ని ఆచరించి మాంగల్యాన్ని మరియు అష్టైశ్వర్యాలను పొందుతారని చెప్పారు.ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అదేవిధంగా ప్రాంగణాన్ని అందంగా పల్లె వాతావరణం తలపించే విధంగా అలంకరించి ఆలోచింపజేశారు.సంక్రాంతి పండుగలో ప్రధాన ఘట్టాలైన భోగి, నోములు, భోగి పళ్ళు, మంగళ గౌరీవ్రతం తదితర కార్యక్రమాలు ఉత్సాహంగా చేపట్టి, విద్యార్థుల సాంప్రదాయ వస్త్రాదారణతో పండుగ విశిష్టతను అద్భుతంగా వర్ణించారన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద రోటావేటర్లు పంపిణీ

**వెంకటాపూర్ జనవరి 08 (ప్రజాజ్యోతి);**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలానికి వ్యవసాయ యాంత్రీకరణ పథకం(ఎస్ఎం ఏఎం)క్రింద సబ్సిడీపై 2025 సంవత్సరానికి మంజూరైన రొటావేటర్లను రామానుజా పూర్ గ్రామానికి చెందిన నీరటి పద్మ,బుర్ర యాదలక్ష్మలకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.ఇంకా ఆసక్తి గల రైతులు వారి పట్టా పాస్ బుక్,ఆధార్,దరఖాస్తు ఫారంతో ఫోటో సంభందిత ఏఈఓ ను సంప్రదించాలని వెంకటాపూర్ మండల వ్యవసాయ అధికారి శైలజ తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పి.సునీల్ కుమార్,మహి పవన్,జై ఆగ్రో ఏజెన్సీ ప్రతినిధులు రాజ మొగిలి,రమణారెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ రైతుల విద్యుత్ సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజా బాట

### సర్పంచ్ సర్పంచ్ బరిగల బాబు



**రాయపర్తి జనవరి 8 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలయ్య పల్లి గ్రామంలో విద్యుత్ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా గురువారం తిరుమలాయపల్లి గ్రామ సర్పంచ్ బరిగల బాబు మరియు వార్డ్ మెంబర్లు కుమారస్వామి విద్యుత్ శాఖడి ఈ బక్క దానయ్య లు మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా వినియోగదారులుకు విద్యుత్ యొక్క భద్రత గురించి వివరిస్తూ వ్యవసాయ భాయి వద్ద ఐరన్ స్టార్టర్ బాక్సులు ఉండకుండా మరియు సర్వీస్ వైర్లకు నక్కులు లేకుండా ఉండేలా చూసుకోవాలని స్టార్టర్లు ఆన్ చేసే టైం లో ఏదైనా టెస్టర్ తో ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని వివరించినాడు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గ్రామ ప్రజలు మరియు విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ విక్రమ్ ౹ాఎ వెంకన్న ప్రవీణ్ మహేష్ రమేష్ ప్రభాకర్ ఈ కార్యక్రమంలో భాగంలో లైన్ కింద చెట్లు కొట్టడం లూస్ లైన్ లాగడం చేయడం జరిగినది గ్రామ ప్రజలు కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# వర్ధన్నపేట పట్టణ సమీపంలో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే నాగరాజు



**పర్వతగిరి జనవరి 8, ప్రజా జ్యోతి :**
వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణం కోసం ఎమ్మెల్యే నాగరాజు టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్రావు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ,వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో పట్టణ సమీపంలో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటు కోసం అవసరమైన స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించి సేకరించడం జరిగిందని,ఈ ఆస్పత్రి ఏర్పాటుతో వర్ధన్నపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సులభంగా, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే ఇబ్బందులు తప్పుతాయని,ప్రజల ఆరోగ్యం మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, వర్ధన్నపేట అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ 100 పడకల ఆస్పత్రి త్వరలోనే మంజూరు అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం లో వృద్ధులకు నిత్య భోజన పంపిణీ

### - శ్రీ శుభానంద బ్రహ్మాణ నిత్యన్నా సత్రము ఆధ్వర్యంలో సేవా

### కార్యక్రమం ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ మమత



**కాళేశ్వరం, జనవరి 08 ( ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో స్కంద ఆశ్రమం ఆధ్వర్యంలో వృద్ధులు, నిరుపేదలకు నిత్యం భోజనం అందించే సేవా కార్యక్రమాన్ని వ్యవస్థాపకులు మాడుగుల చంద్రశేఖర్ శర్మ, కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయోభారం కారణంగా ఉపాధి లేక, ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా మారనుందని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం గ్రామాల్లోని పలు వాడల్లో ఉన్న నిరుపేద వృద్ధుల ఇళ్లకు వెళ్లి ఇంటింటికి భోజనాలు పంపిణీ చేశారు. వృద్ధులు భోజనం అందుకున్న వెంటనే నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ శుభానంద బ్రహ్మణ సత్రము చేపట్టిన ఈ సేవా కార్యక్రమం నిత్యంగా కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజంలో వృద్ధులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, దాతలు, సేవా మనసున్న వారు ఈ కార్యక్రమానికి సహకరించాలని వారు కోరారు. ఈ సేవా కార్యక్రమం కాళేశ్వరం ప్రాంతంలో మానవతా సేవలకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# విద్యుత్ వినియోగంపై అవగాహన




**మహాముత్తారం,జనవరి 8. ప్రజాజ్యోతిః**
ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా గురువారం నిమ్మగూడెంలో 15 కేవీఏ ట్రాన్స్ఫార్మర్ వద్ద గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులు విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. అదే విధంగా జీరో బిల్లులు రాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఏ ఈ ప్రశాంత్ రెడ్డి, ఏఎల్ఎం సురేష్, సమ్మయ్య,సర్పంచ్ రాజేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీల పై సమీక్ష

### ఎంపీడీఓ క్రాంతి కుమార్, ఎంఈఓ లక్ష్మణ్ రావు



**మల్హర్, జనవరి 08 ప్రజాజ్యోతి :**
మలహార్ రావు మండల కేంద్రంమైన తాడిచర్ల లోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ క్రాంతి కుమార్ అధ్యక్షతన సిఎం కప్ క్రీడల నిర్వహణ పై మండల విద్యాధికారి లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శులు, పిఈటిలతే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ సీఎం కప్ క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలని క్రీడా పోటీలు గ్రామస్థాయిలో ఈనెల 17 నుండి 22 వరకు. మండల స్థాయిలో ఈనెల 28 నుండి 31 వరకు. నియోజవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుండి 7 వరకు. జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10 నుండి 14వ వరకు. రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 19 నుండి 26వ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో జరిగే ఈ సీఎంకప్ క్రీడా పోటీలకు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో బాల బాలికలు, పురుషులకు. స్త్రీలకు ఖోఖో కబడ్డీ వాలీబాల్ అథ్లెటిక్ విభాగంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలలో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా గ్రామస్థాయి వరకు ప్రజలకు సమాచారం చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్రీడా పోటీలలో విద్యార్థులు పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు, క్రీడాభిరుచి కలిగిన యువతి యువకులకు, క్రీడాభిమానులకు గ్రామస్థాయి అధికారులు అవగాహన కల్పించి ఆన్లైన్లో అధిక సంఖ్యలో నమోదు చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలములోని అన్ని పాఠశాలల పిఇటిలు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవో పాల్గొన్నారు. వివరాలకు ఎంపీడీవో, ఎంఈఓలను సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

# తల్లి సర్పంచ్ కొడుకు పెత్తనం

### కాంగ్రెస్ నాయకుల ఆరోపణ

**మల్హర్, జనవరి 08 ప్రజాజ్యోతి :**
మండలంలోని అడ్వాలపల్లి గ్రామ సర్పంచ్ గా అజ్మీరా సారక్క ఇటీవల గెలుపొందగా తన కొడుకు అజ్మీరా బాలాజీ నాయక్ పెత్తనం చలాహిస్తూ అన్ని తానై అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని అడువాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బానోతు రాజు నాయక్, కాంగ్రెస్ నాయకుడు మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు అజ్మీరా రాజు నాయక్ ఆరోపించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన నేపథ్యంలో అడువాలపల్లి సర్పంచ్ అజ్మీర సారక్క అధికార కార్యక్రమాల్లో హాజరు కాకుండా కొడుకు మాత్రం తానే సర్పంచ్ గా వ్యవహరిస్తూ అధికారిక కార్యక్రమాలకు హాజరవుతూ పంచాయితీ రాజ్ చట్టానికి తూట్లు పొడుస్తున్నట్లుగా తెలిపారు. ఇందుకు సాక్షత్తు నిదర్శనమే బుధవారం జీపీ కార్యాలయ అవరణలో ప్రభుత్వం సబ్సిడీపై అందజేసిన వ్యవసాయ పనిముట్లను సర్పంచ్ కొడుకు పిల్డ్ అసిస్టెంట్ తో కలిసి అందజేయడమేన్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.



# ఉల్లాస్ (అమ్మకు అక్షరమాల) ద్వారా ప్రతి మహిళను అక్షరాసులుగా తీర్చిదిద్దాలి

## మెప్మా డీ.ఎం.సీ రాజేశ్వరి

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 8.** అమ్మకు అక్షరమాల పథకంతో నిరక్షరాస్యత నిర్మూలన, వయోజన విద్యా విభాగానికి సంబంధించి ఉల్లాస్ పథకంలో భాగంగా గురువారం రోజున భూపాలపల్లి సి.ఆర్.సి మెప్మా ఆఫీస్ నందు ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగినది .కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ పురపాలక సంఘంలోని 32 స్లం లెవెల్ ఫెడరేషన్ నుండి ఆఫీస్ బేరర్స్ మరియు రిసోర్స్ పర్సన్స్, మెప్మా సిబ్బంది సుమారు 90 మంది హాజరయ్యారు . వీరికి మెప్మా హెడ్ ఆఫీస్ హైదరాబాద్ నుండి వచ్చిన కె. మాధవి. ఎం. పద్మ సి ఆర్ పి లతో ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఇప్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి హాజరైన మెప్మా డీ.ఎం.సీ వి .రాజేశ్వరి మాట్లాడుతూ,శిక్షణ కార్యక్రమంలో అమ్మకు అక్షరమాల లో భాగంగా చదువు యొక్క ప్రాముఖ్యత గురించి ప్రతి మహిళ చదువు నేర్చుకోవాలని ఆవశ్యకత గురించి చెప్పడం జరిగింది. మహిళ సంఘాలలో ఉండే నిరక్ష రాశులను గుర్తించి అదే మహిళా సంఘాలలో మహిళ సమాఖ్యలలో ఉండే మహిళలు వాలంటీర్లుగా మారి చదువుట రాయట నేర్పించాలని శిక్షణలో సి ఆర్ పి లు తెలియజేయడం జరిగింది. అప్లికేషన్ తనే పూర్తిచేసేలా





బ్యాంకులో కూడా సంబంధిత అప్లికేషన్ ఫామ్స్ ని చెక్కులు రాసుకునేలా సంతకాలు పెట్టేలా మరియు డబ్బులు విత్ డ్రా చేసే విధంగా ప్రతి మహిళ తయారు అవ్వాలని ఈ యొక్క శిక్షణ సదస్సులో పూర్తిగా తెలిపారు విద్య నేర్చుకోవడంలో వయసుతో ఎలాంటి సంబంధం ఉండదని ఈ యొక్క శిక్షణలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది శ్యాంబాబు నిర్మల విజయ్ పాల్గొన మరియు వయోజన విద్య విభాగం నుండి వేణుగోపాల్ , పాల్గొనడం జరిగినది.

# వర్ధనపేట పట్టణంలోనే 100 పడకల ఆసుపత్రి నిర్మించాలని రిలే నిరాహార దీక్షలు

**వర్ధన్నపేట జనవరి 8, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేటఅబశ్రీశ్రీ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో టెంట్ కింద ఉద్యమాలు చేసిన నాయకులు, యువకులు నేడు వర్ధన్నపేట పట్టణంలో 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్ కోసం మళ్లీ పోరుబాట పట్టారు.వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ప్రస్తుతం 30 పడకల ఏరియా హాస్పిటల్‌ను 100 పడకల హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసిన అనంతరం, దానిని ఉప్పరపల్లి క్రాస్ వద్దకు తరలించే ప్రభుత్వ ప్రతిపాదనపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో వర్ధన్నపేట సాధన సమితి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు ఐక్యంగా పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ, పట్టణానికి మధ్యలో ఉన్న హాస్పిటల్‌ను ప్రజల కు అందుబాటులో ఉండేలా ఇక్కడే కొనసాగించాలి. తెలంగాణ



సాధన సమయంలో నడిచిన ఉద్యమం లాంటి పోరాటం ఇప్పుడు ఆరోగ్య హక్కుల కోసం సాగుతుంది. 100 పడకల హాస్పిటల్ పూర్తిగా వచ్చే వరకు ఉద్యమం ఆగదు అని స్పష్టం చేశారు.ఉద్యమం కొనసాగుతున్న క్రమంలో ధర్నా స్థలాన్ని సందర్శించే ప్రజల సంఖ్య కూడా పెరుగుతోంది. వర్ధన్నపేట పట్టణంలో ఈ అంశం హాట్‌టాపిక్‌గా మారింది.

# అక్రమ సంబంధం హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదీ

**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 8.** జయశంకర్ భూపాలపల్లి జిల్లా,కాటారం మండల పరిధిలో నమోదైన అక్రమ సంబంధం హత్య కేసులో గురువారం రోజున గౌరవనీయులైన రమేష్ బాబు ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ న్యాయస్థానం, భూపాలపల్లి తుది తీర్పును వెలువరించింది.ఈ కేసులో నిందితుడు రాదండి రవి (వయస్సు 31 సంవత్సరాలు) ను దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం, అతనికి జీవిత ఖైదీ కారాగార శిక్షతో పాటు రూ.10,500/- జరిమానా విధించింది. వివరాలలోకి వెళితే,కాటారం మండలం విలసాగర్ గ్రామానికి చెందిన నిందితుడు రాదండి రవి మరియు అదే గ్రామానికి చెందిన బోడ పూజ మధ్య కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగుతోంది. ఈ క్రమంలో నిందితుడు పూజ వద్ద నుండి సుమారు రూ.5 లక్షల నగదు మరియు బంగారు ఆభరణాలు తీసుకున్నాడు. అనంతరం ఆమె వివాహం చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో, నిందితుడు ఆమెను హతమార్చాలని పథకం రచించాడు.అందులో భాగంగా 12-03-2019 రాత్రి సుమారు 10.00 గంటల సమయంలో,




పూజ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఆమెపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. తీవ్రంగా గాయపడిన పూజను హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ 13-03-2019న మృతి చెందింది.ఈ హత్య కేసును పోలీసులు శాస్త్రీయంగా దర్యాప్తు చేసి పక్కా ఆధారాలతో చార్జ్‌షీట్ దాఖలు చేయగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎదులాపురం శ్రీనివాస్ సమర్ధవంతంగా వాదనలు వినిపించడంతో నిందితుడికి శిక్ష ఖరారైంది.ఈ కేసు దర్యాప్తులో సీఐలు హథిరాం, కే. శివప్రసాద్, ఎస్ఐ నరేష్, లైజెనింగ్ ఆఫీసర్ వెంకన్న, సీడీఓ రమేష్ లు కీలకంగా పనిచేసినందుకు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ గారు వారిని అభినందించారు.ఈ తీర్పుతో నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు తప్పవని, చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరని పోలీసులు స్పష్టం చేశారు.

# నాగార్జున డైరీ ప్రారంభం

**చిట్యాల( ప్రజా జ్యోతి) జనవరి 8,** మండల కేంద్రంల్లో నాగార్జున డైరి పార్లర్ నూతన శాఖ నాగార్జున డైరీ సీఈఓ కృష్ణ ప్రసాద్ ఎండి ప్రభాకర్ రావు ,వార్డ్ మెంబర్ తౌటం నవీన్ ,ముఖ్యఅతిథిగా సర్పంచ్ తౌటం లక్ష్మ చేతులమిదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తౌటం నవీన్ మాట్లాడుతూ 2006లో ప్రారంభించిన నాగార్జున డైరీ వినియోగదారులకు నాణ్యత కూడిన ఉత్పత్తులను అందించడమే ధ్యేయమని పాడి రైతులకు నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు నాగార్జున పాలు పెరుగు పన్నీరు, నాగార్జున రైస్ ఆర్ఎన్ఆర్ జైశ్రీరామ్ వినియోగదారులు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో నాగార్జున కంపెనీ సేల్స్ మేనేజర్ వెనిశెట్టి శివకుమార్ గ్రామ ప్రజలు, కంపెనీ ఏఎస్ఎమ్ వెంకటేష్ విజయ్ రాకేష్ పార్లర్ నిర్వాహకులు సిద్ధార్థ సురేష్ కంకణాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఎక్స్ ప్లోజివ్ వ్యాన్ బైక్ డీకొని వ్యక్తి మృతి

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, జనవరి 8.**భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ కృష్ణ కాలనీ అంబేద్కర్ స్టేడియం సమీపంలో కేటీకే ఆరవ గని నుండి వస్తున్న సింగరేణి సంస్థకు చెందిన ఎక్స్ క్లూజివ్ వ్యాన్, మరియు టూవీలర్ బైక్ ఢీకొన్న సంఘటనలో కృష్ణ కాలనీకి చెందిన వ్యక్తి దొడ్డ రమణయ్య మృతి చెందాడు. మృతుడు కృష్ణ కాలనీలో చిన్న కిరాణం నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు వీరికి భార్య ఇద్దరు కుమారులు కలరు. ఇతని మృతితో కృష్ణ కాలనీలో విషాదఛాయలు అలముకున్నాయి..



# కట్ర్యాల శ్రీ మల్లికార్జున దేవస్థాన కమిటీ ఎన్నిక





**వర్ధన్నపేట జనవరి 8 ప్రజా జ్యోతి** :వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి సంక్రాంతి బ్రహ్మోత్సవాల సందర్భంగా 2026 సంవత్సరానికి గాను గురువారం ఉత్సవ కమిటీని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కమిటీ గౌరవ అధ్యక్షుడిగా గుజ్జ రవీందర్ రెడ్డి, అధ్యక్షుడిగా చేవ్వల్ల స్వామి, ఉపాధ్యక్షుడిగా చెంగల చిరంజీవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదే విధంగా ముత్యాల సంజీవ, కృష్ణ, యాదగిరి, కుమార్ రాజా, ప్రశాంత్, అశోక్, దేవేందర్, వెంకన్న, ముత్యాల మల్లేశం, జంపాల మల్లేశం, లింగాలులను కమిటీ డైరెక్టర్లుగా ఎన్నుకున్నట్లు గ్రామ సర్పంచ్ రాయపురం రమ్య రాజు ప్రకటించారు.కమిటీ ఎన్నిక నేపథ్యంలో నెలకొన్న రాజకీయ సవాళ్లను గ్రామస్తులు సమిష్టిగా ఎదుర్కొని కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో గ్రామంలో సానుకూల వాతావరణం నెలకొంది. ఉత్సవాల విజయానికి గ్రామస్తులంతా కలిసి కట్టుగా పనిచేస్తామని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## జంతు వధశాలను పునరుద్ధరించాలి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- ఖాజీపేటలో గల కమేలాను క్షత్ర స్థాయిలో పరిశీలన**


**- నిరంతరం కమర్షియల్ చెత్త సేకరణ చేయండి**



**వరంగల్ సిటీ, జనవరి 08(ప్రజాజ్యోతి):**
ఖాజీపేటలో గల జంతు వధశాల (కమేలా)ను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. గురువారం బల్దియా పరిధి 63వ డివిజన్ పరిధి లోగల కమేలా, 28 వ డివిజన్ ఇంతేజార్ గంజ్ ప్రాంతంలో మేయర్ శానిటేషన్ తనిఖీలు చేపట్టి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా బల్దియా పరిధి 28వ డివిజన్ బట్టల బజార్ ప్రాంతంలో గల ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ సమీపంలో మేయర్ క్షత్ర స్థాయిలో శానిటేషన్ తనిఖీలు చేపట్టారు. ప్రతి కమర్షియల్ దుకాణానికి టైం షెడ్యూల్ కేటాయించి చెత్త సేకరణ జరపాలని ఎవరైనా దుకాణ దారులు చెత్తను రోడ్డుపై వేస్తే పెనాల్టీ లు విధించాలని మేయర్ అన్నారు. అనంతరం ఖాజీపేటలో గల కమేలా తో పాటు ఇంటిగ్రేటెడ్ నాన్ వెజ్ మార్కెట్ ను మేయర్ క్షత్ర స్థాయిలో సందర్శించారు, స్లాటర్ హౌస్ (కమేల) ను పరిశీలించి అధికారుల ఆదేశించిన మేయర్ పూర్తి స్థాయి లో జంతు వధశాలను పునరుద్ధరించాలని అన్నారు. సమీపంలో గల ప్రభుత్వ భూమిని శు భ్రం చేసి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, అందులో ఏలాంటి నిర్మాణం చేపడితే ఉపయుక్తం గా ఉంటుంది అనే విషయాన్ని ఇంజనీరింగ్ అధికారులు నిర్ధారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ శ్రీ రజాలే, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఏ ఈ విజయ లక్ష్మి, సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

**ఏటూరునాగారం జనవరి 08 ప్రజా జ్యోతి :**
ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆకులవారిఘనపురంలోని అభినవ వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారి కళ్యాణ మహోత్సవ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త బల్ల భద్రయ్య. అన్నారు.అభినవ వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆహ్వాన పత్రికను బల్ల భద్రయ్య ధర్మకర్త, కమిటీ సభ్యులు. అందజేశారు. అనంతరం కళ్యాణ మహోత్సవ కరపత్రాలు ఆవిష్కరించారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో అభినవ వీరభద్ర స్వామి దేవస్థానము రహదారిని పరిశీలించారు . మండల కాంగ్రెస్ నాయకులు .అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి అన్నదాన కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షత్, మండల నాయకుడు ఎండీ తాజద్దీన్ అన్నదాన కార్యక్రమానికి 125 కేజీల బియ్యం కూరగాయలు అందిస్తామని, ఉత్సవాలు నిర్వహణకు సహకారాలు కాంగ్రెస్ పార్టీ తరపున అందజేస్తామన్నారు.కళ్యాణ మహోత్సవ ఉత్సవశీ జనవరి 13. నుండి 15 వరకు నిర్వహణ జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షత్, మండల నాయకులు ఎండీ తాజద్దీన్, గంపల శివకుమార్.మండల యూత్ ఉపాధ్యక్షుడు సయ్యద్ ముస్తఫా. తదితరులు పాల్గొన్నారు.



## భద్రకాళి సన్నిధిలో ఎల్ఐసి ఏజెంట్ల సంకల్ప పూజ



**వరంగల్ సిటీ, జనవరి 08(ప్రజాజ్యోతి):**
నగరంలోని ములుగు రోడ్ వద్ద గల ఎల్ఐసి వరంగల్ 2 బ్రాంచి ఏజెంట్లు భద్రకాళి అమ్మవారి సన్నిధిలో ఏం.డి.ఆర్.టి సంకల్ప పూజ చేశారు. భారతీయ జీవిత భీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫీ1964) వరంగల్ 2 బ్రాంచ్ ఆధ్వర్యంలో గురువారం శాఖ సీనియర్ బ్రాంచి మేనేజర్ పి హనుమంతు, ఏబిఎం ప్రవీణ్ మరియు యూనియన్ డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్ సమక్షంలో 60 మంది ఏజెంట్లు వ్యాపార సంకల్పం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ బి ఎం హనుమంతు మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ వృత్తి చాలా పవిత్రమైనదని, ప్రతి ఒక్క ఏజెంట్ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఎక్కువ సంఖ్యలో ప్రజలకు బీమా సౌకర్యం అందే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం యూనియన్ డివిజన్ రెసిడెంట్ సెక్రటరీ పబ్బా రాజా శ్రీనివాసరావు మాట్లాడుతూ సంకల్పం తీసుకున్న ప్రతీ ఏజెంట్ ఎం.డి.ఆర్.టి (యు ఎస్ ఎ) కు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఇంచార్జి ప్రెసిడెంట్ ఆకుల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి. తండా అశోక్, డివిజన్ నాయకులు గన్నోజు శ్రీనివాసచారీ, వర్నె తిరుపతి, మల్లాడి రాజిరెడ్డి, చోళ్ళేటి అశోక్, డోలి కోటేశ్వర్, దురిశెట్టి సంతోష్ కుమార్, బల్సుగూరి శ్రీను, ఇనుగాల శ్రీనివాస్, వంగాల వీరాస్వామి, ఎరుకల రఘునరెడ్డి, దాడి బిక్షపతి, మన్నెం ఇంద్రా రెడ్డి, రమేష్, కంది ప్రభాకర్, వెంకటేశ్వర్లు, చెల్పూరి శ్రీను, సురేందర్ మరియు మహిళా నాయకులు శ్రావణి, సరిత, సునీత, లక్ష్మి, మౌనిక, ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

## గెలిచిన 10 రోజుల్లోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్



**వర్ధన్నపేట జనవరి 8, ప్రజా జ్యోతి :**
వరంగల్ జిల్లా,వర్ధన్నపేట మండలం,నల్లబెల్లి గ్రామ నూతన సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ గెలిచిన పది రోజుల్లోనే గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో ప్రధానంగా పారిశుధ్యం పై శ్రద్ధ వహిస్తూ ముందుకు వెళు తున్నారు. గ్రామంలో ప్రధాన సమస్య యైన మండలంలోనే పెద్ద చెరువైన నల్లబెల్లి గ్రామ చెరువు కట్టపై గత 15 సంవత్సరాలుగా ముళ్లపోదలతో అల్లుకోవడం వల్ల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని గమనించి, వెంటనే మొదటి తీర్మానంలోనే గ్రామంలోని చెరువు కట్ట పై ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉన్న ముళ్లపోదలను తొలగించే పనులను ప్రారంభించడం కోసం శ్రీకారం చుట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ చెరువు కట్ట సుందరీకరణ, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడని గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నల్లబెల్లి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్లు తెలియజేశారు. గ్రామంలోని ఆలయాల పరిశుభ్రత, పురాణత ఆలయాలను వెలుగులోకి తీసుకురావడం కోసం ముందడుగు వేయడం జరిగిందని,అందులో భాగంగానే ఆలయాల పరిశుభ్రతలో కూడా కీలకంగా వ్యవహరించి ఆలయాలను సుందరీకరణ చేయడం, గ్రామంలోని పాఠశాలను కూడా అభివృద్ధి చేయడం కోసం తీర్మానాలు చేయడం జరుగుతుందని, గెలిచిన అనంతరమే ప్రజలకు అవసరాలకు అనుగుణంగా పనులు చేస్తున్నారని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ పాటశాలల్లో నే విద్యార్థులకు నాణ్యమైన విద్య

**విద్యార్థుల్లో ఆత్మ న్యూనత భావాన్ని తొలగించి ఆత్మాభిమానం పెంపొందించడానికి యూనిఫామ్,టై, షూస్,బెల్టుల పంపిణి**

**ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి జనవరి 7 ప్రజాజ్యోతి:**
ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పేరుక వీడు, జగన్నాధపల్లి, దుబ్బ తండా, సన్నూరు, గన్నారం, తట్టే కుంట తండా కేశవాపురం కేశవాపురం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధనిక ,బీద భేదం చూపించకుండా అందరూ సమానమే అని గుర్తించాలని కోరుతూ శ్రీనివాస్ రెడ్డి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కూడా యూనిఫామ్ షూ టైం లో ఉండాలని ఆలోచించి పాఠశాల విద్యార్థులకు గురువారము. యూనిఫామ్ టి షర్ట్ బెల్ట్ షూస్అందించారు. దీంతో విద్యార్థుల్లో అందరూ సమానమే అనే భావం నెలకొంటుందని అందరు సమానమైనది అన్నారు. ఈ కార్యక్రమములో మాజీ ఎంపీపీ సీనుగు అనిమిరెడ్డి జెడ్పిటిసి మాజీ రంగు కుమార్ గౌడ్ పూస మధు సురేందర్ రాథోడ్ రంగారెడ్డి గజ వెల్లి ప్రసాద్ అయితే రామచందర్ సాయి గౌడ్ ,నరేష్, చందు సతీష్ , రమాకాంత్తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రైతుల విద్యుత్ సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజా బాట

**సర్పంచ్ సర్పంచ్ బరిగల బాబు**

**రాయపర్తి జనవరి 8 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలయ్య పల్లి గ్రామంలో విద్యుత్ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా గురువారం తిరుమలాయపల్లి గ్రామ సర్పంచ్ బరిగల బాబు మరియు వార్డ్ మెంబర్లు కుమారస్వామి విద్యుత్ శాఖది ఈ బక్క దానయ్య లు మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా వినియోగదారులకు విద్యుత్ యొక్క భద్రత గురించి వివరిస్తూ వ్యవసాయ భాయి వద్ద ఐరన్ స్టార్టర్ బాక్సులు ఉండకుండా మరియు సర్వీస్ వైర్లకు నక్కులు లేకుండా ఉండేలా చూసుకోవాలని స్టార్టర్లు ఆన్ చేసే టైం లో ఏదైనా టెస్టర్ తో ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని వివరించినాడు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గ్రామ ప్రజలు మరియు విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ విక్రమ్ వాఎ వెంకన్న ప్రవీణ్ మహేష్ రమేష్ ప్రభాకర్ ఈ కార్యక్రమంలో భాగంలో లైన్ కింద చెట్లు కొట్టడం లూస్ లైన్ లాగడం చేయడం జరిగినది గ్రామ ప్రజలు కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# సీఎం కప్ క్రీడా పోటీల పై సమీక్ష

**ఎంపీడీఓ క్రాంతి కుమార్, ఎంఈఓ లక్ష్మణ్ రావు**



**మల్హర్, జనవరి 08 ప్రజాజ్యోతి :**
మలహార్ రావు మండల కేంద్రంమైన తాడిచర్ల లోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ క్రాంతి కుమార్ అధ్యక్షతన సిఎం కప్ క్రీడల నిర్వహణ పై మండల విద్యాధికారి లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శులు, పిఈటిలతే సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎంఈఓ మాట్లాడుతూ సీఎం కప్ క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలని క్రీడా పోటీలు గ్రామస్థాయిలో ఈనెల 17 నుండి 22 వరకు.మండల స్థాయిలో ఈనెల 28 నుండి 31 వరకు. నియోజవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుండి 7 వరకు. జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10 నుండి 14వ వరకు. రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 19 నుండి 26వ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో జరిగే ఈ సీఎంకప్ క్రీడా పోటీలకు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో బాల బాలికలు, పురుషులకు. స్త్రీలకు ఖోఖో కబడ్డీ వాలీబాల్ అథ్లెటిక్ విభాగంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సీఎం కప్ క్రీడా పోటీలలో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా గ్రామస్థాయి వరకు ప్రజలకు సమాచారం చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్రీడా పోటీలలో విద్యార్థులు పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు, క్రీడాభిరుచి కలిగిన యువతి యువకులకు, క్రీడాభిమానులకు గ్రామస్థాయి అధికారులు అవగాహన కల్పించి ఆన్లైన్లో అధిక సంఖ్యలో నమోదు చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండలములోని అన్ని పాఠశాలల పిఇటిలు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవో పాల్గొన్నారు. వివరాలకు ఎంపీడీవో, ఎంఈఓలను సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

# వర్ధన్నపేట పట్టణ సమీపంలో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే నాగరాజు

**పర్వతగిరి జనవరి 8, ప్రజా జ్యోతి :**
వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణం కోసం ఎమ్మెల్యే నాగరాజు టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్రావు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ,వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో పట్టణ సమీపంలో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటు కోసం అవసరమైన స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించి సేకరించడం జరిగిందని,ఈ ఆస్పత్రి ఏర్పాటుతో వర్ధన్నపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సులభంగా, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే ఇబ్బందులు తప్పుతాయని,ప్రజల ఆరోగ్యం మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, వర్ధన్నపేట అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ 100 పడకల ఆస్పత్రి త్వరలోనే మంజూరు అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తల్లి సర్పంచ్ కొడుకు పెత్తనం

**కాంగ్రెస్ నాయకుల ఆరోపణ**

**మల్హర్, జనవరి 08 ప్రజాజ్యోతి :**
మండలంలోని అద్వాలపల్లి గ్రామ సర్పంచ్ గా అజ్మీరా సారక్క ఇటీవల గెలుపొందగా తన కొడుకు అజ్మీరా బాలాజీ నాయక్ పెత్తనం చలాహిస్తూ అన్ని తానై అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని అడువాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బానోతు రాజు నాయక్, కాంగ్రెస్ నాయకుడు మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు అజ్మీరా రాజు నాయక్ ఆరోపించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన నేపథ్యంలో అడువాలపల్లి సర్పంచ్ అజ్మీర సారక్క అధికార కార్యక్రమాల్లో హాజరు కాకుండా కొడుకు మాత్రం తానే సర్పంచ్ గా వ్యవహరిస్తూ అధికారిక కార్యక్రమాలకు హాజరవుతూ పంచాయితీ రాజ్ చట్టానికి తూట్లు పొడుస్తున్నట్లుగా తెలిపారు. ఇందుకు సాక్షత్తు నిదర్శనమే బుధవారం జీపీ కార్యాలయ అవరణలో ప్రభుత్వం సబ్సిడీపై అందజేసిన వ్యవసాయ పనిముట్లను సర్పంచ్ కొడుకు పిల్డ్ అసిస్టెంట్ తో కలిసి అందజేయడమేన్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.



# కాళేశ్వరం లో వృద్ధులకు నిత్య భోజన పంపిణీ

**- శ్రీ శుభానంద బ్రహ్మణ నిత్యన్నా సత్రము ఆధ్వర్యంలో సేవా**

**కార్యక్రమం ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ మమత**

**కాళేశ్వరం, జనవరి 08 ( ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో స్కంద ఆశ్రమం ఆధ్వర్యంలో వృద్ధులు, నిరుపేదలకు నిత్యం భోజనం అందించే సేవా కార్యక్రమాన్ని వ్యవస్థాపకులు మాదుగుల చంద్రశేఖర్ శర్మ, కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయోభారం కారణంగా ఉపాధి లేక, ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా మారనుందని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం గ్రామాల్లోని పలు వాడల్లో ఉన్న నిరుపేద వృద్ధుల ఇళ్లకు వెళ్లి ఇంటింటికి భోజనాలు పంపిణీ చేశారు. వృద్ధులు భోజనం అందుకున్న వెంటనే నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ శుభానంద బ్రహ్మణ సత్రము చేపట్టిన ఈ సేవా కార్యక్రమం నిత్యంగా కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజంలో వృద్ధులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, దాతలు, సేవా మనసున్న వారు ఈ కార్యక్రమానికి సహకరించాలని వారు కోరారు.ఈ సేవా కార్యక్రమం కాళేశ్వరం ప్రాంతంలో మానవతా సేవలకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.



# విద్యుత్ వినియోగంపై అవగాహన

**మహాముత్తారం,జనవరి 8. ప్రజాజ్యోతి:**
ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా గురువారం నిమ్మగూడెంలో 15 కేవీఏ ట్రాన్స్ఫార్మర్ వద్ద గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రైతులు విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు.అదే విధంగా జీరో బిల్లులు రాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని గుర్తు చేశారు.ఈకార్యక్రమంలో ఏ ఈ ప్రశాంత్ రెడ్డి, ఏఎల్ఎం సురేష్, సమ్మయ్య,సర్పంచ్ రాజేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఫాస్టర్లకు నిత్యావసర వస్తువులు నూతన వస్త్రాలు పంపిణీ

**సి సి ఓ సి కమిటీ అధ్యక్షుడు పైడిపెల్లి ఎల్లేశా**



**ఏటూర్ నాగారం జనవరి 08 ప్రజా జ్యోతి :** ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపురంలో గురువారం ఫాస్టర్లకు నిత్యావసర వస్తువులు నూతన వస్త్రాలు 25కేజీల బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ సిసిఓసి కమిటీ అధ్యక్షులు రెవరెండ్ పైడిపెల్లి ఎల్లేశా మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఆయా మండలాలలో ఉన్న 30 మంది పాస్టర్లకు నిత్యవసర సరుకులు.25 కేజీల బియ్యం. నూతన దుస్తులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా జిల్లా కమిటీ అధ్యక్షులు వారి అందరి కోసం ప్రార్థన చేసి వారిని ఆశీర్వదించారు.ప్రతి ఒక్కరూ కుటుంబం తో కలిసి ఆయురారోగ్యాలతో బాగుండాలని దీవించారు. దేవుడి సేవలో ఆయన మార్గంలో ప్రయాణం చేస్తూ ఫాస్టర్లు సేవలను అందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పాటిస్తేనే కుటుంబ భవిష్యత్ సురక్షతం

**ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్**



**నర్సంపేట జనవరి 8 (ప్రజా జ్యోతి):** నర్సంపేటలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో డఫోడిల్స్ పాఠశాల సంపూర్ణ మద్దతువిద్యతో పాటు విలువలు, బాధ్యతలను నేర్పడమే డఫోడిల్స్ లక్ష్యం - డఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ రోడ్డు భద్రత పాటిస్తేనే కుటుంబ భవిష్యత్ సురక్షతంగా ఉంటుందని ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం నర్సంపేట పట్టణ కేంద్రంలో నర్సంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం లోఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.హెల్మెట్ లేకపోతే రైడ్ కాదూ సీటు బెల్ట్ లేకపోతే డ్రైవ్ కాదు అనే నినాదాలతో నిర్వహించిన బైక్ ర్యాలీలో డఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బైక్ ర్యాలిని ప్రారంభించిన డీసీపీ అంకిత్ కుమార్, హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకు, సీట్ బెల్ట్ వినియోగించిన నాలుగు చక్రాల వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేస్తూ అభినందిస్తూ డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూరోడ్డు భద్రత ప్రతి ఒక్కరి వ్యక్తిగత బాధ్యత. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనాల్లో సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారి తీస్తుంది. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు అని అన్నారు.అనంతరం డఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూరోడ్డు భద్రత ఒక రోజు కార్యక్రమం కాదూ ఇది జీవితాంతం పాటించాల్సిన బాధ్యత.అందుకే మా డఫోడిల్స్ పాఠశాలలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలు అలవాటు చేస్తే సమాజంలో తప్పకుండా మార్పు వస్తుంది. విద్యతో పాటు విలువలు, బాధ్యతలను నేర్పడమే డఫోడిల్స్ లక్ష్యం అని భవిష్యత్తులో కూడా రోడ్డు భద్రత వంటి సామాజిక కార్యక్రమాల్లో డఫోడిల్స్ పాఠశాల ముందుండి పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో సీఐ రఘుపతి రెడ్డి, అరుణ్ కుమార్, పోలీస్ శాఖ, డఫోడిల్స్ పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ రీటా, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడాప్రతిభకు సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశం

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)** యువత తమ క్రీడా ప్రతిభను కనబరచడానికి సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశమని ఈ పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు.గురువారం ములుగు జిల్లా కలెక్టరేట్ లో సీఎం కప్ రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..గ్రామీణస్థాయి క్రీడాకారులలో ప్రతిభను వెలికితీయడం కోసం సీఎం కప్ రెండవ ఎడిషన్ సరైన వేదిక అని,ఈ అవకాశాన్ని గ్రామీణస్థాయి యువత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ క్రీడాపోటీలకు సంబంధించిన అవగాహన కల్పించడానికి జిల్లాలో ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు మూడు రోజుల వరకు,8న ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉదయం 9గంటల నుండి 10 గంటల వరకు,జడ్పీహెచ్ఎస్ మల్లంపల్లి పాఠశాలలో 11 గంటల నుండి 12గంటల వరకు,జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ పాఠశాలలో మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటలవరకు,జడ్పీహెచ్ ఎస్ గోవిందరావుపేట పాఠశాలలో సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు,9న ఏటూరునాగారం ఐటిడిఏ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు,జడ్పీహెచ్ఎస్ మంగపేట పాఠశాలలో 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు,ఏహెచ్ఎస్ గర్ల్స్ తాడ్వాయి పాఠశాలలో మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటల వరకు,10వ తేదీన జడ్పీహెచ్ఎస్ ముప్పనపల్లి పాఠశాలలో ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు,జడ్పీహెచ్ఎస్ వాజేడు పాఠశాలలో 11 గంటల నుండి మధ్యాహ్నం12 గంటలవరకు,జడ్పీహెచ్ఎస్ వెంకటాపురం పాఠశాలలో మధ్యాహ్నం 2 గంటల నుండి 3గంటలవరకు టార్చ్ ర్యాలీ కొనసాగనుందని పేర్కొన్నారు.శాట్స్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు వివిధ స్థాయిల్లో మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ నెల 17 నుండి 22 వరకు గ్రామస్థాయిలో, 28 నుండి 31 వరకు వరకు మండల స్థాయి, ఫిబ్రవరి 3 నుండి 7 వరకు నియోజకవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 10 నుండి 14 వరకు జిల్లా స్థాయిలో,ఫిబ్రవరి 19 నుండి 26 వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరగనున్నాయని తెలిపారు. ములుగు జిల్లా క్రీడాకారులు ఎక్కువ మెడల్స్ సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి మలోత్ సర్దార్ సింగ్,డి.ఈ.ఓ సిద్ధార్థ రెడ్డి,జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పగడాల వెంకటేశ్వర్ రెడ్డి,ఇతర అధికారులు,పీడీలు,పి.ఈ.టి లు,కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ**



**వెంకటాపూర్ జనవరి 08 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వెంకటాపూర్ సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ అన్నారు.గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది పేద విద్యార్థులు ఉంటారని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. విద్యార్థులకు రోజు వారి పాఠశాల మెనూ ఆధారంగా ఆహారం నాణ్యత సరిగా అందుతున్నాయా లేదా అని విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్న భోజన సిబ్బందిని వంటలకు కూరలు మంచిగా వండాలని హెచ్చరించారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు,ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి,మాజీ ఎస్ ఎంసి చైర్మన్ చీకుర్తి రమేష్, వార్డుమెంబర్లు బానోత్ సునీల్ గవాస్కర్,నల్ల కోటి, కాంగ్రెస్ మండల నాయకులు జాకీర్,అన్నెవేన శ్రావణ్, మిల్కూరి యుగేందర్,బుస్స గణేశ్,బానోత్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి చలికి వరి నారుమడి యాజమాన్యం లో ప్రత్యేక మెలకువలు



**వరంగల్ కలెక్టరేట్ జనవరి 08 (ప్రజా జ్యోతి) :** వరంగల్ జిల్లా రైతాంగంకు తెలియజేయునది యాసంగిలో చలి వాతావరణము ఎక్కువగా ఉన్నందున వరి నారుమడి కి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. చలి సమస్యను అధిగమించడానికి నారుమడి చుట్టూ ఇనుప చువ్వలు లేదా వెదురు కర్రలతో ఊతం ఇచ్చి నారుమడి పైన పలుచని పాలిథిన్ షీట్ లేదా ఖాళీ పాలిథిన్ యూరియా బస్తాల సంచులతో తయారు చేసిన పట్టాలతో సాయంత్రం వేళలో కప్పి ఉంచి మరుసటి రోజు ఉదయాన్నే తీసివేయాలి. రాత్రి వేళలో నీరు నిండుగా ఉంచి, తెల్లవారుజామున నీరు తీసివేసి కొత్తనీరు పెట్టాలి. జింక్ లోపల లక్షణాలు కనిపించిన ఎడల జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటిలో చొప్పున కలుపు కొని నారు పైన పిచికారి చేయాలి. రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గినప్పుడు, చలి తీవ్రత పెరిగి సరిగా నారు ఎదగక ఎర్రబడి, కొన్నిసార్లు నారు కూడా చనిపోతుంది. కావున నారు ఆరోగ్యంగా పెరగడానికి పైపాటిగా యూరియా రెండు గుంటల నారుమడికి రెండు కిలోలు చొప్పున దానికి ఐదు గ్రాముల కార్బన్డిజం ఐమ్యాకోజెబ్ (సాఫ్) మిశ్రమ మందును కలిపి వేసుకోవాలి. వరి నారుమడి చలి తీవ్రతకు నారు పసుపు రంగుకు లేదా ఎర్రబడినచో లీటర్ నీటికి 10 గ్రాముల 19:19:19 చొప్పున కల్పి పిచికారీ చేయాలి. నారు పీకే ఏడు రోజులు ముందు తప్పని సరిగా గుంట నార్మడికి 400 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఇసుకలో కలిపి నారుమడిలో పలుచగా నీరు ఉంచి చల్లాలి. దీని వలన మొగిపురుగు మరియు ఉల్లి కోడు వరి నాటిన తర్వాత 20 -25 రోజుల వరకు రాకుండా అరికట్టును ఆకులపై నూలుకండె ఆకారంలో మచ్చలు కన్పించిన యెడల అగ్గితెగులుగా భావించి ట్రయిసైక్లోజోలు ఐమ్యాంకొజెబ్ (మెర్జర్) లీటర్ నీటికి 2.5 గ్రాముల చొప్పున పిచికారీ చేసి అరికట్టుకోవాలి.20 నుండి 25 రోజుల లేత నారును నాటు పెట్టుకోవాలి. రైతులందరూ పైన తెలిపిన సలహాలు, సూచనలు పాటించి ఆరోగ్యవంతమైన లేత నారును నాటు పెట్టుకొని అధిక దిగుబడి పొందాలని జిల్లా వ్యవసాయాధికారి కె. అనురాధ తెలిపారు.

# తండా అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దాం

**-గత పాలన కంటే మెరుగైన పరిపాలన అందిస్తాం.-సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామసభలు.**

**-చెరువుకొమ్ము తండా సర్పంచ్ మహబూబ్ సింగ్ రాథోడ్.**



**చెన్నారావుపేట జనవరి 8 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల పరిధిలోని చెరువుకొమ్ము తండా గ్రామ పంచాయతీ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని సర్పంచ్ మహబూబ్ సింగ్ రాథోడ్ పిలుపునిచ్చారు. గురువారం తండాలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రథమ గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు సర్పంచ్ అధ్యక్షత వహించగా, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై తమ సమస్యలను విన్నవించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాథోడ్ మాట్లాడుతూ.. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, గత పాలన కంటే మెరుగైన పరిపాలన అందిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా తండాలో నెలకొన్న వీధిలైట్లు, పారిశుధ్యం, మంచినీటి సరఫరా వంటి మౌలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. రైతులకు అవసరమైన సాగునీరు, రోడ్ల సౌకర్యం కల్పించడంతో పాటు, స్థానిక ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఐదేళ్ల కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, అందరి సలహాలతో తండాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొర్ర మోహన్, వార్డు సభ్యులు భుక్యా రవి, స్వామి, పంచాయతీ కార్యదర్శి శ్యాం ప్రసాద్, పాఠశాల హెచ్.ఎం భానోత్ వెంకన్న, ఏఎన్ఎం కవిత, అంగన్వాడీ టీచర్లు రాణి, మంజుల, ఆశా కార్యకర్త సునీత, గ్రామ పెద్దలు మరియు తండా వాసులు పాల్గొన్నారు.

## గురుకుల డిగ్రీ కళాశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**వరంగల్ సిటీ, జనవరి 08(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేట బైపాస్ రోడ్డులో గల సాంఘిక సంక్షమ గురుకుల మహిళ (వరంగల్ తూర్పు) డిగ్రీ కళాశాలలో గురువారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తరగతుల వారిగా సంక్రాంతి పండగను తలపించే విధంగా రంగవల్లులు తీర్చిదిద్దారు. గౌరమ్మలను చేసి మధ్యలో నిలిపి ఆటపాటలతో అలరించారు. పండగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఉపన్యాసాలిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. వి రాధిక, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విభాగంవారు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కోత, కుట్టు లేని 'కుని' ఆపరేషన్

**వరంగల్ సిటీ, జనవరి 08(ప్రజాజ్యోతి):**



వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాలతో నగరంలోని ఉర్సు సీకేఎం అనుబంధ ఆసుపత్రిలో పురుషులకు కుటుంబ నియంత్రణ క్యాంపు నిర్వహించడం జరిగినది. పురుషులకు చేసే కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సకు 24 మంది పేరు నమోదు చేసుకొని డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ కార్తీక్ సర్జన్ల ఆధ్వర్యంలో విజయవంతంగా శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ప్రారంభించి మాట్లాడుతూ పురుషులకు చేసే వేసేక్టమీ ఆపరేషన్ సాధారణమైనది. ఎలాంటి కోత కుట్టు లేని రెండు నిమిషాలలో నిర్వహించే ఆపరేషన్. ఇది చేసుకోవడం వలన పురుషులలో ఎలాంటి వైకల్యము రాదని వాళ్లు సాధారణమైన జీవితము గడుపుతూ కుటుంబ బాధ్యత నిర్వహించవచ్చునని తెలిపినారు. గతంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆపరేషన్ చేయించుకొని సాధారణమైన జీవితం గడుపుతున్నారని, ఎలాంటి సమస్యలు రాలేదని తెలిపినారు. పురుషులు ముందుకు వచ్చి వేసేక్టమీ ఆపరేషన్ చేయించుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మాత శిశు సంరక్షణ కార్యక్రమం అధికారి డాక్టర్ విజయకుమార్, స్థానిక వైద్యాధికారి డా. ప్రతీక్, డిప్యూటీ డెమో, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసరోత్సవాలలో బాగంగా పాఠశాలలో అవగాహన




**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 08 ( ప్రజాజ్యోతి) :** జాతీయ రోడ్డు భద్రత మాసఉత్సవాలలో భాగంగా గురువారం రవాణా శాఖ అధికారుల ఆధ్వర్యంలో గ్రీన్వుడ్, సాన్ మారియా స్కూళ్లలో జనగామ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ వుడ్ హైస్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు దిశా నిర్దేశాలు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా ఫ్యాన్ మారియా స్కూల్లో మైనర్ డ్రైవింగ్ పై అవగాహన కల్పించడం జరిగింది. వాహన తనిఖీల సమయంలో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే తల్లిదండ్రులను కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ డిటిఓ శ్రీనివాస్ గౌడ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాపునగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా



**చెన్నారావుపేట జనవరి 8 (ప్రజా జ్యోతి:)**చెన్నారావుపేట మండలం బాపునగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి, బాధావతు రాజేందర్ రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కష్టకాలంలో ప్రతిపక్షంలో ఉండి పదేళ్లపాటు కష్టపడి పనిచేసి పార్టీని బలోపేతం చేసి శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపు కోసం పనిచేశామన్నారు.మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మండల నాయకులు గ్రామ అధ్యక్షునికి సపోర్టు ఇవ్వకుండా విషయం తెలియనియకుండా వేరే వారికి సర్పంచ్ గా మద్దతు ఇచ్చి వెన్నుపోటు రాజకీయాలతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సహకరించకపోవడం వల్ల వారి స్వార్థబుద్ధితో సర్పంచ్ పదవి కోల్పోవాల్సి వచ్చిందని,తాను మనస్థాపం చెంది రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## ములుగులో జువెనైల్ జస్టిస్ బోర్డు ఏర్పాటు




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా పరిధిలోని బాలనేరస్థుల కేసులను విచా రించేందుకు జువెనైల్ జస్టిస్ బోర్డు ఏర్పాటు చేసినట్లు ములుగు జిల్లా ప్రధానన్యాయ మూర్తి ఎస్ వి పి సూర్య చంద్ర కళ తెలి పారు.గురువారం బాలరక్ష భవన్ లో జిల్లా జడ్జి జువెనైల్ జస్టిస్ బోర్డును ప్రారం భించారు.18 ఏళ్ల వయసులోపు బాలలు నేరం చేస్తే వాటిని జువెనైల్ జస్టిస్ బోర్డులో విచారణ జరిపిస్తామని అన్నారు.ప్రతి బుధవారం ప్రిన్సిపాల్ మెజిస్ట్రేట్ గుంటి జ్యోత్స్న ఆధ్వర్యంలో కేసుల విచారణ జరిపించి మార్పుకు కృషి చేస్తారని తెలిపారు.బాలలు ఎవరైనా న్యాయవాదిని నియమించుకునే స్తోమతలేని వారికి ఉచిత న్యాయసాయం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిఎల్ఎస్ఏ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి టి.కన్యలాల్,అదనపు జుడిషియల్ మెజిస్ట్రేట్ మధులిక తేజ,జువెనైల్ జస్టిస్ బోర్డుసభ్యులు మేరుగు సుభాష్,జిల్లా సంక్షేమశాఖ అధికారి తుల రవి,ప్రొబేషన్ అధికారి ఏ.రమణమూర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్ వేణు గోపాలచారి,ప్రధాన కార్యదర్శి రుద్రోజు బిక్షపతి,పిపిలు, శంకర్,రాంసింగ్,న్యాయ వాదులు,పిల్లల పరిరక్షణ అధికారి ఓంకార్,చైల్డ్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాంచందర్ రావుకు ఘన స్వాగతం పలికిన గందే నవీన్

**వరంగల్ సిటీ, జనవరి 08(ప్రజాజ్యోతి):**



వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం గురువారం నగరంలోని రాజశ్రీ గార్డెన్ లో జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ 28వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ గందే కల్పన నవీన్ రాష్ట్ర అధ్యక్షుడు కి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గందే కల్పన నవీన్ మాట్లాడుతూ వరంగల్ లో పార్టీ కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం శుభసూచకం అన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు నాయకులు, కార్యకర్తల్లో దిశానిర్దేశం అవుతుందన్నారు.

# రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బి.జె.పి అభ్యర్థులను గెలిపించండి

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి , జనవరి 8:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు వివిధ జిల్లాల పర్యటనలో భాగంగా గురువారం రోజున భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బిజెపి అభ్యర్థులు గెలిచినట్లయితే కేంద్రం నుండి అధికంగా నిధులు వచ్చే అవకాశం ఉంటుంది తద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి, రాష్ట్ర నాయకులు ధర్మారెడ్డి, జిల్లా



నాయకులు కన్నం యుగధీశ్వర్, గీస సంపత్, పాపయ్య హెచ్.ఎం.ఎస్ నాయకులు అప్పాని శ్రీనివాస్, మహిళా మోర్చా నాయకులు, యువమోర్చా నాయకులు మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ల కోసం భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**సెర్ప్ సీఈఓ డి. దివ్య ఐ.ఏ.ఎస్.**

**జిల్లా అదనపు కలెక్టర్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఈఓ**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 08 ( ప్రజాజ్యోతి ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరా మహిళా శక్తి' పథకంలో భాగంగా మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన భూమి బదలాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సెర్ప్ సీఈఓ డి. దివ్య ఐ.ఏ.ఎస్. అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి ఆమె జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వారితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సోలార్ ప్లాంట్ల పురోగతి, స్థలాల కేటాయింపుపై సమీక్ష జరిపారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భూములను గుర్తించి, నిబంధనల ప్రకారం వెంటనే బదలాయింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో పనిచేసి పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఈ ప్లాంట్ల ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక బలం చేకూరుతుందని, దీనిని ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ వీడియో




కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, కలెక్టరేట్ ఈ - సెక్షన్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు. సమీక్ష అనంతరం అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు రివ్యూ చేసి క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న భూమి వివరాలను వెంటనే సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు.

# గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

**ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కరుణాకర్ ఆదేశం**

**నల్లబెల్లిలో నీటి సరఫరా పరిశీలన**

**మెయింటెనెన్స్‌లో అవినీతిపై విచారణకు కాంగ్రెస్ డిమాండ్**



**నల్లబెల్లి, జనవరి 8( ప్రజా జ్యోతి):** మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ (మిషన్ భగీరథ) వరంగల్ సర్కిల్ ఎస్.ఇ కరుణాకర్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నల్లబెల్లి మండల కేంద్రంలో పర్యటించి తాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించారు. స్థానిక వాటర్ ట్యాంకులను సందర్శించి, నీటి విడుదలను స్వయంగా పరిశీలించారు.?ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ.పాలేరు నుంచి సరఫరా అయ్యే మిషన్ భగీరథ నీటిలో సాంకేతిక లోపం కారణంగా గత 15 రోజులుగా 17 మండలాలకు సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లోని స్థానిక వనరుల ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరుగుతుందా లేదా అన్న అంశంపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు ఇతర గ్రామాల్లో ప్రస్తుతం ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా నీటి సరఫరా కొనసాగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈ దేవేందర్ రెడ్డి, పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి: బత్తిని మహేష్**

నల్లబెల్లిలో గత మూడు నెలలుగా మిషన్ భగీరథ నీరు రాకపోయినా, మెయింటెనెన్స్ పేరుతో నిధులు దుర్వినియోగం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బత్తిని మహేష్ ఆరోపించారు. గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఈ అవినీతిపై జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

# లే ఆవుట్ కమిటీ సమావేశం



**వరంగల్ కలెక్టరేట్ జనవరి 08 (ప్రజా జ్యోతి) :** వరంగల్ జిల్లాలో లేఅవుట్ అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన లేఅవుట్ కమిటీ సమావేశం గురువారం జిల్లా కలెక్టరేట్ లో జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా జిడబ్ల్యూ ఎంసీ పరిధిలో ఐదు లే అవుట్ అనుమతుల కోసం ప్రతిపాదనలను కమిటీ నిబంధనల ననుసరించి పరిశీలించి, సమావేశంలో చర్చించి అనుమతి మంజూరు చేసింది. ఈ సమావేశంలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిటిసిపి జ్యోతి, కుడా పిఓ అజిత్ రెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఇజ్జగిరి, జిల్లా రోడ్ల భవనాల అధికారి రాజేందర్, జిల్లా ఇరిగేషన్ అధికారి కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుతున్న సేవలు మరింత మెరుగుపడేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**



**జనగామ జిల్లా ప్రతినిధి జనవరి 08 ( ప్రజాజ్యోతి) :** ఘనపూర్ స్టేషన్ మున్సిపాలిటీ పరిధిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ గురువారం మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించి, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, ప్రజా సేవల అమలు, పెండింగ్ పనుల స్థితిగతులు తదితర అంశాలపై ఆయన విపులంగా సమీక్షించారు. ప్రజలకు అందుతున్న సేవలు మరింత మెరుగుపడేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదుపరి అదనపు కలెక్టర్ జెడ్పిహెచ్ఎస్ ఘనపూర్ స్టేషన్‌లో పోలింగ్ స్టేషన్లు, డిస్ట్రిబ్యూషన్,ఎ రిసెప్షన్ సెంటర్ (డిఆర్సి) కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు, భద్రతా చర్యలు, త్రాగునీరు, శౌచాలయ సదుపాయాలు, క్యూలైన్ నిర్వహణ, సిబ్బంది ఏర్పాట్లు వంటి అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిగా సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఘనపూర్ స్టేషన్, తహసీల్దార్, పబ్లిక్ హెల్త్ శాఖ డిఈ, ఏఈ, సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# నిజాన్ని నిర్భయంగా వెలికి తీసే పత్రిక ప్రజాజ్యోతి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు






**శాయంపేట జనవరి 8 ప్రజా జ్యోతి:**
నిజాన్ని నిర్భయంగా వెలికి తీసే పత్రిక ప్రజా జ్యోతి పత్రిక అని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మరియు తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, సిఐ రంజిత్ రావు పేర్కొన్నారు. గురువారం ప్రజా జ్యోతి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ నిజాలను నిర్భయంగా రాయగలిగిన పత్రిక ప్రజాజ్యోతి పత్రిక అని కొనియాడారు. రాష్ట్రంలో జరుగుతున్న విషయాలను ఎప్పటికప్పుడు ప్రజలకు పత్రిక పరంగా చేరవేయడంలో ప్రజా జ్యోతి పత్రిక ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఒడిదడుగులను అధిగమిస్తూ రోజురోజుకి నీతివంతమైన ప్రభలమైన వార్తలను చేరవే స్తున్నదని అన్నారు. రాబోయే రోజులలో మరింత మంచివార్తలతో ప్రజల ముందుకు వచ్చి మన్ననలు పొందాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షలు కాలేశ్వరం నర్సయ్య, ప్రజా జ్యోతి రిపోర్టర్ కొడిమాల రాజేందర్ జనం సాక్ష రిపోర్టర్ బుచ్చిబాబు పాల్గొన్నారు.




# ఉల్లాస్ అక్షరాస్యతపై ఆర్పీలకు శిక్షణ



**పరకాల, జనవరి 08,(ప్రజా జ్యోతి):**
పరకాల పురపాలక సంఘం పరిధిలోని మెప్మా విభాగంలో పనిచేస్తున్న ఆర్పీలు, ఎస్ఎల్ఎఫ్ ఓబీలకు 'ఉల్లాస్ ఉ అమ్మకు అక్షరమాల' అక్షరాస్యత కార్యక్రమం అమలులో భాగంగా ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని పురపాలక సంఘం కౌన్సిల్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఎల్ఎఫ్ ఓబీలు, ఎస్ఎల్ఎఫ్ ఆర్పీలు తమ పరిధిలోని ఎస్ఎస్‌జి మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాస్యులను గుర్తించి, పదిమందికి ఒక వాలంటీర్‌ను ఎంపిక చేసి మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కే. నారాయణ, పురపాలక సంఘం కమిషనర్ అంజయ్య, మెప్మా టీఎంసీ సతీష్, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఎమ్మెల్యే పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి




**శాయంపేట జనవరి 8 ప్రజా జ్యోతి:**
వార్తా పత్రికలలో వచ్చిన కథనాలపై విచారణ జరిపించి ఆ అహంకార ఎమ్మెల్యేపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని శాయంపేట మండల కేంద్రంలో దళిత సంఘం, మరియు తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఓ వార్తాపత్రిక కథనాల్లో వచ్చిన కథనాల ప్రకారం దళిత నాయకుడిపై అగ్రవర్ణ ఎమ్మెల్యే చెప్పుతో దాడి అనే కథనంపై తీవ్రంగా ఖండిస్తూ అహంకార ఎమ్మెల్యే రాజీనామా, మరియు క్షమాపణ చెప్పాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దళిత బహుజన నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయాలలో ఓటమిని జీర్ణించుకోలేక ఆ దళిత నాయకుడి పైనే అభాండం మోపి తోటి నాయకుల సమక్షంలోని చెప్పుతో కొట్టడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అనంతరం అహంకార ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేశారు. అదేవిధంగా రాజకీయాలలో గెలుపు ఓటములు సహజం, ఏది ఏమైనాప్పటికీ కిందిస్థాయి నాయకులు తప్పు చేస్తే సరిదిద్దాల్సిన పై నాయకులు దళిత నాయకుల పైన ఇలా దాడి చేయడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. అదేవిధంగా ఈ రాష్ట్రంలో ఉన్న అధిక జనాభా కలిగిన దళిత జాతిని బహిరంగంగా దాడి చేయడం మనువాదాన్ని గుర్తు చేస్తుందని అన్నారు. కాబట్టి ఈ వార్త కథనాల్లో వచ్చిన కథనాలపై సమగ్ర విచారణ జరిపించి ఆ అగ్రవర్ణ అహంకార ఎమ్మెల్యే పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి యావత్ దళిత జాతికి మొత్తం క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో దళిత ఉద్యమం అంటే ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో దళిత ఓట్ల బలమేందో ఆహంకార ఎమ్మెల్యేకి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మారపల్లి క్రాంతికుమార్,వంగరి సాంబయ్య, అంకేశ్వరపూ ఐలయ్య, తుడుం వెంకటేష్, మారపెల్లి విజయ్, మారపల్లి సుధాకర్, పాల్గొన్నారు.

# పేదలకు అండగా సంక్షేమ పథకాలు

## నల్లబెల్లి మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నల్లబెల్లి, జనవరి 8( ప్రజాజ్యోతి):**



పేదలు బాధిత కుటుంబాల సంక్షమమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఎంతో దోహదపడుతున్నాయని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, నాయకులు భూక్య బహుసింగ్ అన్నారు. గురువారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నల్లబెల్లి మండలం నారక్కపేట, బుచ్చిరెడ్డిపల్లె గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నారక్కపేట గ్రామానికి చెందిన దిడ్డి ప్రమీలకు రూ. 18,500, బుచ్చిరెడ్డిపల్లెకు చెందిన బానోతు సోమ్లా. భూక్య మంగమ్మలకు ఒక్కొక్కరికి రూ. 60,000 చొప్పున మంజూరైన చెక్కులను నాయకులు అందజేశారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అనారోగ్యం ఇతర విపత్కర పరిస్థితుల్లో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా మారిందని, ఈ ఆర్థిక సాయంతో ఆయా కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసిందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల విద్యుత్ సమస్యల తొలగించేందుకు ప్రజాబాట

## - ఎన్పీడిసిఎల్ ములుగు ఎస్ఈ ఆనందం

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**



రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించే అందుకోసం ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎన్పీడీసీఎల్ ములుగు ఎస్ఈ ఆనందం అన్నారు. గురువారం ములుగు జిల్లా ములుగు మండలంలోని మదనపల్లిలో విద్యుత్ అధికారుల ప్రజాబాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను ఎస్ఈ దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సొంతంగా ట్రాన్స్ఫార్మర్ల వద్ద రిపేర్లు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈలు నాగేశ్వర్ రావు,రాజు,ఏఈ రవి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**శాయంపేట జనవరి 8 ప్రజా జ్యోతి:**




సైబర్ నేరాల పట్ల అ ప్ర మ త్త ం గా ఉండాలని విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం చేతన్ గోరే కార్ అన్నారు. గురువారం మం డలంలోని సాం ఘిక సంక్షమ గురుకుల పాఠశాల (బాలికల) హాస్టల్లో ఫైనాన్షియల్ లిటరసీ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఆర్థిక అక్షరాస్యత పైన విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా అపరిచిత లింకులను ఓపెన్ చేసి మోసపోవద్దని, మరియు ఉచిత బహుమతులకు ఆశపడి ఖాతాలో ఉన్న డబ్బులను పోగొట్టుకోవద్దని అన్నారు విద్యార్థులు చిన్నప్పటి నుండే వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకులు ఇచ్చిన డబ్బులను పొదుపు చేసుకొని ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ హనుమకొండ జన్ను మహేందర్, మరియు ఎస్బిఐ శాయంపేట మేనేజర్ ఫాతిమా, పాఠశాల సిబ్బంది, మరియు ఎఫ్ ఎల్ సి మదన్ గోపాల్, మరియు సి ఎఫ్ ఎల్ పరకాల కౌన్సిలర్స్ క్రాంతి, విజయ్, ప్రసాద్, మరియు ఎల్కతుర్తి కౌన్సిలర్, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్డ్ సర్వేయర్లు అవగాహన కలిగి ఉండాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ జనవరి 08 (ప్రజా జ్యోతి)**
హనుమకొండ జిల్లాలో భూమి కొలతలకు సంబంధించి ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అందుబాటులోకి వచ్చిన నూతన సర్వే మిషన్ పై లైసెన్స్డ్ సర్వేయర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. భూమి కొలతల శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నూతన సర్వే మిషన్ తో భూమి కొలతలు ఏ విధంగా చేపట్టాలనే అంశంపై గురు, శుక్రవారాల పాటు హైదరాబాద్ లోని భూమి, కొలతల శాఖ నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్ తో ధర్మసాగర్, హసన్ పర్తి మండలాలకు సంబంధించిన లైసెన్స్డ్ సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే చేసే పాత, నూతన మిషన్ల గురించి కలెక్టర్ అడిగితెలుసుకున్నారు. నూతన మిషన్ తో సర్వే చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లైసెన్స్డ్ సర్వేయర్లు భూములకు సంబంధించిన ఖచ్చితమైన కొలతలు తీసుకోవాలన్నారు. భూముల సర్వేకు సంబంధించిన అన్ని అంశాల పైన తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. నూతన సర్వే మిషన్ లోని అంశాలు (ఫీచర్స్)



అన్నింటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా భూమి కొలతల అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్. శ్రీనివాసులు, డిప్యూటీ ఇన్స్పెక్టర్లు సారంగపాణి, రాజనర్సింహ, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్

## ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అజీజ్ ఖాన్

**హనుమకొండ జనవరి 08 (ప్రజా జ్యోతి)**
గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, హనుమకొండ జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎండి అజిజ్ ఖాన్ అన్నారు. సీఎం కప్ 2025



రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ గురువారం హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం ఎదుట ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అజీజ్ ఖాన్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఔత్సాయిక క్రీడాకారులను వెలుగులోకి తీసుకు వచ్చేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో హనుమకొండ జిల్లాలోని ప్రతి గ్రామంలో క్రీడల పై అవేర్నెస్ పెంచేందుకు సీఎం కప్ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ రవి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించే ఎందుకే సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నారు.హనుమకొండ యువజన క్రీడా అధికారి గుగులోత్ అశోక్ కుమార్ మాట్లాడుతూ సీఎం కప్ టార్చ్ ర్యాలీ రెండు రోజులపాటు హనుమకొండ జిల్లాలోని అన్ని మండలాలలో నిర్వహిస్తున్నమని చెప్పారు. మొదటి రోజు జీఎన్ఎస్ స్టేడియం నుంచి ప్రారంభమైన ర్యాలీ పబ్లిక్ గార్డెన్ అదాలత్, హంటర్ రోడ్డు, నాయుడు పెట్రోల్ పంప్, మామునూర్, వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్, ఐనవోలు ఆర్చ్ నుండి జడ్.పి.హెచ్.ఎస్ పున్నేలు, ఐనవోలు, వెంకటాపూర్, వనమాల కనపర్తి, తరాలపల్లి, రాంపేట కడిపికొండ, జిహెచ్ఎస్ కాజీపేట, మడికొండ, ధర్మసాగర్, జానకిపురం, మల్లికుదుర్ల, సోడషపల్లి, వేలేరు, కొత్తకొండ, ముల్కనూర్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, హసన్ పర్తి మీదుగా జేఎన్ఎస్ కు చేరుకుంటుందని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 9 వ తేదీన కమలాపూర్ మండలం అంబాల, గూడూరు, లక్ష్మపూర్, శనిగరం, నడికూడ, పరకాల, కామారెడ్డి పల్లి, శాయంపేట, ఆరేపల్లి, తిరుమలగిరి ఆత్మకూరు, గూడెప్పాడ్, ఊరుగొండ, ఒగ్లాపూర్, దామెర, ఆరేపల్లి ములుగు రోడ్డు మీదుగా టార్చ్ ర్యాలీ తిరిగి హనుమకొండ లోని జె ఎన్ ఎస్ కు చేరుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనం కలెక్టర్ రవి, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వరద రాజేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్‌లో చర్చనీయాంశంగా క్రషర్ ఎన్ఓసి అంశం

### - పంచాయతీ పాలక వర్గం ప్రజల సంక్షమం వైపా - క్రషర్ నుండి వచ్చే నిధుల వైపా

### - సర్పంచ్, ఉపసర్పంచ్‌ల వైఖరేంటి - దేవునూరు గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**ధర్మసాగర్, డిసెంబర్08 (ప్రజాజ్యోతి)**
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో గ్రామ పర్యావరణ పరిరక్షణ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే గ్రామ పరిధిలో ఉన్న క్రషర్ల వల్ల ప్రజలు దుమ్ము ధూళి, శబ్ద కాలుష్యం, ఆరోగ్య



సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో, మరో కొత్త క్రషర్‌కు ఎన్ఓసి ఇవ్వాలన్న ప్రతిపాదనపై గ్రామంలో వ్యతిరేకత పెరుగుతోంది.ఈ నేపథ్యంలో కొత్త క్రషర్ అనుమతులకు ఎన్ఓసి మంజూరు చేయవద్దని కోరుతూ ధర్మసాగర్ గ్రామ వార్డు మెంబర్లు డిప్యూటీ తహశీల్దార్‌కు అభ్యంతర పత్రాన్ని సమర్పించిన విషయం విధితమే. క్రషర్ల వల్ల తాగునీటి వనరులు కలుషితమవుతున్నాయని, పంట భూములు దెబ్బతింటున్నాయని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారని వారు ఆ పత్రంలో వివరించారు.అయితే ఈ అంశంపై గ్రామంలోని కొందరు వ్యక్తులు అభ్యంతరం వ్యక్తం చేసిన వార్డు మెంబర్లతో మాట్లాడుతూ, "మీరు గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. క్రషర్ల వల్ల గ్రామ పంచాయతీకి సంవత్సరానికి సుమారు ఐదు లక్షల రూపాయల ఆదాయం వస్తుంది. ఆ నిధులను మీరు అడ్డుకుంటున్నారు" అంటూ విమర్శలు చేసినట్లు సమాచారం. దీనికి వార్డు మెంబర్లు స్పష్టమైన సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. "ప్రజల క్షమమే మాకు ముఖ్యం. క్రషర్ల వల్ల వచ్చే నిధులు గ్రామానికి అవసరం లేదు. ఐదు లక్షల రూపాయల కోసం గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని తాకట్టు పెట్టలేం" అంటూ వారు తేల్చి చెప్పినట్లు సమాచారం. క్రషర్ల వల్ల కలిగే దీర్ఘకాలిక నష్టాలుఆరోగ్య ఖర్చులు, భూగర్భ జలాల కాలుష్యం, వ్యవసాయ భూముల నాశనంగ్రామానికి వచ్చే ఆదాయాన్ని మించిపోతాయని వారు వివరించినట్లు తెలిసింది. ఇదే సమయంలో గతంలో దేవునూరు గ్రామం ఒక ఆదర్శంగా నిలిచిన విషయం ప్రస్తావనకు వస్తోంది. దేవునూరు గ్రామంలో మైనింగ్ చేసేందుకు కంపెనీలు ముందుకు వచ్చినప్పుడు, అప్పటి సర్పంచ్, ఉపసర్పంచ్‌లు ప్రజలతో కలిసి "మైనింగ్ వద్దు ఉ పర్యావరణమే ముద్దు" అనే నినాదంతో ఉద్యమించారు. గ్రామసభల ద్వారా ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేసి, మైనింగ్ కంపెనీలు గ్రామంలోకి రాకుండా అడ్డుకుని గ్రామ పర్యావరణాన్ని కాపాడుకున్నారు. కానీ ధర్మసాగర్ గ్రామంలో క్రషర్ ఎన్ఓసి అంశంపై సర్పంచ్, ఉపసర్పంచ్‌లు ఇప్పటివరకు స్పష్టమైన వైఖరి వెల్లడించకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజల చేత ప్రజల కోసం ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులే ప్రజల ఆరోగ్య సమస్యల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎందుకని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వార్డు మెంబర్లు మాత్రమే ప్రజల పక్షన నిలబడి పర్యావరణ పరిరక్షణ కోసం ముందుకు రావడం గమనార్హమని పలువురు అభిప్రాయపడుతున్నారు. దేవునూరు గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని, ధర్మసాగర్ గ్రామ ప్రజల ఆరోగ్యం, పర్యావరణాన్ని కాపాడేలా క్రషర్ అనుమతులపై ప్రభుత్వం, జిల్లా అధికారులు తక్షణమే పునఃపరిశీలన చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్, బహూకరణ

**శాయంపేట జనవరి 8 ప్రజాజ్యోతి:**



కీర్తిశేషులు బాసాని కైలాసం కనుక లక్ష్మ జ్ఞాపకార్థంగా వారి కుమారులైన బాసని చంద్ర ప్రకాష్, జయప్రకాష్, గురువారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్, పరీక్ష ప్యాడ్స్, పెన్నులు భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా చంద్రప్రకాష్ మాట్లాడుతూ మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థులకు ఇట్టి వాటిని అందించడం సంతోషకరమని అన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని సూచించారు.మండలంలో మొదటి ర్యాంకు సాధించిన వారికి 5000 రూపాయలు బహుకరిస్తామని ఈ సందర్భంగా వారు విద్యార్థులకు తెలియజేశారు.

# నాబార్డ్ సహకారంతో యం సువిధ సంస్థ మహిళలకు అందిస్తున్న శిక్షణ అభినందనీయం, ఎమ్మెల్యే,

**శాయంపేట జనవరి 8 ప్రజాజ్యోతి:**




మహిళలు ఆర్థికంగా స్వావలంబులుగా మారేందుకు నాబార్డ్ యం సువిధ సంస్థ అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో నాబార్డు సహకారంతో యం ఉ సువిధ సంస్థ ఆధ్వర్యంలో మహిళల కోసం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మహిళలు ఆర్థికంగా స్వావలంబులుగా మారేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించి కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలరని పేర్కొన్నారు. నాబార్డు సహకారంతో యం ఉ సువిధ సంస్థ మహిళలకు అందిస్తున్న శిక్షణ అభినందనీయం అన్నారు.

# జిలుగులు గ్రామంలో పరిశుద్ధ కార్మికుల కష్టాలు

### మూడు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు

### ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలంటూ ఆవేదన



**ఎల్కతుర్తి జనవరి 08 (ప్రజా జ్యోతి)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగులు గ్రామంలో పనిచేస్తున్న పరిశుద్ధ (స్వచ్ఛత) కార్మికులు మూడు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం గ్రామ పరిశుభ్రత కోసం శ్రమిస్తున్నప్పటికీ జీతాలు అందకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని కార్మికులు వాపోతున్నారు.వేతనాలు రాకపోవడంతో ఇంటి అద్దె, పిల్లల చదువులు, నిత్యావసరాలు, వైద్య ఖర్చులు భరించలేక పోతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న తమను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం సమయానికి వేతనాలు చెల్లించకపోవడం అన్యాయమని, వెంటనే మూడు నెలల బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, వేతనాల సమస్య త్వరగా పరిష్కరించకపోతే ఉన్నతాధికారులను ఆశ్రయించి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. గ్రామ పరిశుభ్రత పనులను కొనసాగించేందుకు ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.